Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైయిటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 250 విశాఖపట్నం, 20 జూలై 2024 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఈ బడ్జెట్ ఎలా ఉండబోతోంది?

# రాష్ట్రపతి చెప్పిందేమిటి?



మోదీ 3.0 తొలి సాధారణ బడ్జెట్‌ను జూలై 23న సమర్పించనున్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఆమె బృందం బడ్జెట్ తయారీలో బిజీగా ఉన్నారు. హల్వా వేడుక ముగిసింది. ఈ బడ్జెట్‌పై సామాన్యులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ప్రతి రంగానికి ప్రత్యేక ప్యాకేజీ కావాలని అడుగుతున్నారు. అయితే జులై 23న పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి బడ్జెట్‌లో ఎలాంటి ప్రకటనలు చేస్తారో ఎవ్వరికి తెలియదు. అందరు ఆశగా ఎదురు చూస్తున్నారు. అయితే, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బడ్జెట్‌కు సంబంధించి ఇప్పటికే సూచనలు ఇచ్చారు.

రాష్ట్రపతి పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఈసారి బడ్జెట్ దీర్ఘకాలిక విధానాలకు సంబంధించిన బడ్జెట్ ఉంటుందని, ప్రధానంగా సామాజిక, ఆర్థిక నిర్ణయాల ప్రకటన ఉంటుందని

(మిగతా 2లో)

# మైక్రోసాఫ్ట్‌తో సంప్రదించాం.. సర్వర్ల అంతరాయంపై కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్

ప్రముఖ టెక్ దిగ్గం మైక్రోసాఫ్ట్‌లో తలెత్తిన సాంకేతిక లోపం ప్రపంచవ్యాప్ంగా చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. విమానాలు మొదలు బ్యాంక్‌లు, స్టాక్ మార్కెట్స్, సూపర్ మార్కెట్స్ వరకు పలు రంగాలకు అంతరాయం కలిగింది. ప్రపంచవ్యాప్తంగా చాలా మంది విండోస్ యూజర్లు బ్లూ స్క్రీన్ ఆఫ్ డెత్ అనే ఎర్రర్ సమస్యను ఎదుర్కొంటున్నారు.

కాగా మైక్రోసాఫ్ట్ సర్వర్ అంతరాయం కారణంగా భారత్‌లోనూ పలు రంగాలపై ప్రభావం పడింది. ఈ నేపథ్యంలోనే కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు. ప్రపంచవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్‌లో ఏర్పడ్డ అంతరాయాన్ని పరిష్కరించేందుకు భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మైక్రోసాఫ్ట్‌తో



సంప్రదింపులు జరుపుతోంది. ఈ అంతరాయానికి కారణం ఏంటో గుర్తించారు. సమస్య పరిష్కారానికి కూడా ప్రక్రియ ప్రారంభమైందని మంత్రి తెలిపారు. అలాగే సమస్య పరిష్కారానికి కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ మైక్రోసాఫ్ట్‌కు పలు కీలక సూచనలు చేసినట్లు మంత్రి ఎక్స్ వేదికగా ప్రకటించారు.

అలాగే ఈ అంతరాయం నేషనల్ ఇన్ఫార్మాటిక్స్ సెంటర్‌పై ఎలాంటి ప్రభావం చూపలేదని మంత్రి పేర్కొన్నారు. ఎన్ఐసీ అనేది ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ నెట్‌వర్క్, ఇది కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, జిల్లాలకు సేవలను అందించే కమ్యూనికేషన్ నెట్‌వర్క్. దీనిపై ఎలాంటి ప్రభావం పడలేదు. దీంతో భారత్‌లో ప్రభుత్వ కార్యకలాపాలకు ఎలాంటి అంతరాయం లేనట్లు తెలుస్తోంది.

ఇదిలా ఉంటే భారత

(మిగతా 2లో)

## 7.3 తీవ్రతతో వణికించిన పెను భూకంపం



చిలీలో పెను భూకంపం సంభవించింది. ఆ దేశ ఉత్తర తీర ప్రాంతాన్ని వణికించింది. భూకంప తీవ్రత అనూహ్యంగా ఉండటంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. సునామీ హెచ్చరికలను జారీ చేశారు.

(మిగతా 2లో)

## ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడండి: సీఎం



**అమరావతి:** ఏపీలో భారీ వర్షాలు, వరదలపై సీఎం చంద్రబాబు ఉండవల్లిలోని నివాసంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 8 జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఉన్నతాధి కారులు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు జిల్లాల్లో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని ఆదేశిం చారు. చెరువులు, వాగుల్లో ప్రవా హాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. గతంలో జరిగిన ఇసుక, మట్టి అక్రమ తవ్వకాలతో

(మిగతా 2లో)

# విశాఖలో ఎడతెరిపిలేని వర్షాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అల్పపీడనం ప్రభావంతో ఏపీ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో జనజీవనం స్తంభించిపోయింది. నగరంలోని రైల్వేస్టేషన్ రోడ్డు, రామకృష్ణా థియేటర్ రోడ్డు, వెలమ వీధి, పూర్ణా మార్కెట్ తదితర ప్రాంతాలు జలమయమయ్యాయి. జ్ఞానాపురం పాతవంతెన వద్ద వరదనీరు నిలిచిపోయింది. విశాఖ ఆర్‌అండ్‌బీ కార్యాలయం నుంచి బిర్లా వరకు సర్వీసు రోడ్డుపై వరద నీరు ప్రవహిస్తోంది. కార్యాలయాలు, పరిశ్రమలకు వెళ్లే ఉద్యోగులు, కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మోకాళ్ల లోతు నీటిలో వాహనాలు నడుపుతూ అవస్థలు పడ్డారు. ఏకధాటిగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విశాఖ, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో పాఠశాలలకు సెలవు ప్రకటించారు. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు.

# ముస్తాబాద్ బాబా దేవాలయంలో ఈనెల 21న గురుపూర్ణిమ వేడుకలు



**విజయవాడ, (విశాఖ సమాచారమ్):** కృష్ణాజిల్లా గన్నవరం మండలం ముస్తాబాద్ లో ఉన్న శ్రీ విజయ దుర్గ సమేత మల్లికార్జున స్వామి మరియు శ్రీ సద్గురు సాయినాథ స్వామి వార్ల ఆలయంలో ఆదివారం 21వ తేదీన గురు పౌర్ణమి సందర్భంగా అత్యంత వైభవోపేతంగా గురుపౌర్ణమి వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ చైర్మన్ జివిఎస్ పద్మావతి ట్రస్టీలు సీనియర్ జర్నలిస్టు నిమ్మ రాజు చలపతిరావు, ఎం దుర్గాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం శ్రీ రాజరాజేశ్వరి అమ్మ వారి స్వరూప శ్రీ విజయ దుర్గ అమ్మవారికి ప్రీతిగా శ్రీ చక్ర నవావర్ణార్చన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ విఘ్నేశ్వర పూజ రుత్విక్‌వరుణ, మహాన్యాస పారాయణ, సూర్య నమస్కారములు, శ్రీ విజయ దుర్గ సమేత మల్లికార్జున స్వామి వారి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, 108 కలసాభిషేకం, శ్రీ దక్షిణామూర్తి స్వామి వారికి, శ్రీ గురు రాఘవేంద్ర స్వామి వారికి అభిషేకములు మరియు శ్రీ సద్గురు సాయినాథ స్వామి వారికి 108 కేజీల పుష్పాభిషేకము శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి వారి వ్రతము, లక్ష్మీ గణపతి పూర్ణాహుతి, మహా అన్నదాన

(మిగతా 2లో)

# గిరి ప్రదక్షిణ కార్యక్రమం విజయవంతం కావాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసి శనివారం జరిగే సింహాచలం గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గిరి ప్రదక్షిణ ఏర్పాట్లు పర్యవేక్షణ నేపథ్యంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, మేయర్ హరి వెంకట కుమారితో కలిసి శుక్రవారం కలెక్టర్ పర్యటించారు. లక్షల సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున సింహగిరిపై క్యూలైన్లు, ఆలయ ప్రదక్షిణ కోసం ఏర్పాటు చేసిన ర్యాంపులు, కొబ్బరి కాయలు కొట్టే ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం వంటి అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉండాల



న్నారు. భక్తులకు దర్శనం ఇచ్చే నీలాద్రి గుమ్మాన్ని ఈఓ కలెక్టర్ కి చూపించి ఏర్పాట్లను వివరించారు. ఆలయ ఉత్తర ద్వారం వద్ద భక్తుల కోసం ఏర్పాటు చేసిన షెడ్డు వర్షానికి కారిపోతుండడాన్ని గమనించిన కలెక్టర్ ఇంజినీర్లకు పలు సూచనలు చేశారు. వర్షం కారణంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం తలెత్తకుండా ఏర్పాట్లుచేయాలని ఆదేశించారు. క్యూ లైన్లలో బురద లేకుండా చూడాలని చెప్పారు. వచ్చే భక్తులకు అర్థమయ్యేలా దారిపొడవునా సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం పటిష్టంగా ఉండాలని, భక్తులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందేలా చూడాలని తెలిపారు. కమాండ్ కంట్రోల్ రూం వద్ద అధికారులు కూడా సమాచారం తెలుసుకునే ఏర్పాటు చేయాలని ఇందుకోసం ప్రత్యేకంగా ఫోన్ నంబర్ ఉండేలా చూడాలని కలెక్టర్ చెప్పారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో మెట్ల మార్గంలోని పరిస్థితిని ఈఓ కలెక్టర్ కి తెలియజేశారు. భారీ వర్షం వచ్చి మెట్ల పైనుంచి వరద వచ్చేలా ఉంటే భక్తులు రాకపోకలు నిలిపేలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షం ఉన్నప్పటికీ ఏర్పాట్లలో ఎక్కడా లోటుపాట్లు ఉండరాదని చెప్పారు. కొండ దిగువ ఏర్పాట్లను వేగవంతం చేయాలని తెలిపారు. కొన్ని చోట్ల షామియానాలు చెదిరిపోవడాన్ని గమనించిన కలెక్టర్ వాటిని సరి చేయడంతో పాటు వర్షానికి భక్తులు తడవకుండా

(మిగతా 2లో)

## జగన్నాథ స్వామి ఉత్సవాల ఆదాయం రూ.19.80 లక్షలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం దక్షిణ నియోజక వర్గం పరిధి 35 వార్డు టౌన్ కొత్తరోడ్ లో వేంచేసియున్న శ్రీ జగన్నాథ స్వామి వారి దేవస్థానం రథయాత్ర మహోత్సవాలు నిన్నటితో ముగిసాయి. శుక్రవారం ఉదయం 10:00 గంటలకు ప్రధాన ఉత్సవ అధికారి (సీఎఫ్ఓ) కే.శిరీష, ఆలయ ఈఓ టి. రాజగోపాల్ రెడ్డి, విశాఖ జిల్లా తనిఖీదారు బి. వసంత్ కుమార్, ఉత్సవ్ కమిటీ సభ్యులు ఎస్. రామకృష్ణ, పి. శ్రీధర్, జె.పరశురాం, డి.హరీష్, ఆర్.వెంకటేష్, మణి కుమార్, ఈశ్వరమ్మ, ఆదిలక్ష్మి, సుశీల సమక్షంలో హుండీలు తెరిచి లెక్కింపు చేయగా, రథయాత్ర పది రోజులకు గాను హుండీ ఆదాయం 19,80,072/- వచ్చింది.

వచ్చే గురువారం అనగా 25-07-2024న దేవస్థానం వద్దనే మహా అన్నదానం కార్యక్రమం జరుగుతుంది.

శ్రీ స్వామి వారి రథయాత్రకు పూర్తి సహాయ సహకారాలు అందించిన గ్రేటర్ విశాఖ

(మిగతా 2లో)

## విశాఖపట్నం ఉక్కు కర్మాగారం లో పన్ను చెల్లింపుదారుల ఔట్రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆదాయపు పన్ను శాఖ'

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆదాయపు పన్ను శాఖ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్, సర్కిల్ 3(1) విశాఖపట్నం ఆధ్వర్యంలో, ఈ రోజు 19 జూలై, 2024న విశాఖపట్నంలోని రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్‌లో ప్రధాన కాన్ఫరెన్స్ హాలులో ఆదాయపు పన్ను శాఖ పన్ను చెల్లింపుదారుల ఔట్‌రీచ్ ప్రోగ్రామ్‌ను నిర్వహించింది.

ఈ కార్యక్రమానికి శ్రీ ఇజ్జాడ మధుసూధనరావు, ఐఆర్ఎస్, ఆదాయపు పన్ను శాఖ డిప్యూటీ కమిషనర్, సర్కిల్ 3(1), విశాఖపట్నం అధ్యక్షత వహించారు, ఈ కార్యక్రమంలో ఇతర ప్రముఖులు పి.వి. శేషగిరిరావు, ఐఆర్ఎస్, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ఇన్ కమ్ టాక్స్ సర్కిల్ 1(1) విశాఖపట్నం, వి శాంత కుమార్, ,CGM (F&A), DR. V.R.BAPA RAO, CGM(Proj) I/c, ఆర్ఐఎన్ఎల్‌తో పాటు విశాఖ ఉక్కు కర్మాగారం మరియు ఆదాయపు పన్ను శాఖకు చెందిన పలువురు సీనియర్ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆర్ఐఎన్ఎల్ సీనియర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ , ఇజ్జాడ మధుసూధనరావు, ఐఆర్ఎస్, ఆదాయపు పన్ను డిప్యూటీ కమిషనర్, సర్కిల్ 3(1), విశాఖపట్నం, పన్ను వర్తింపు సడలింపుకు సంబంధించి ఆదాయపు పన్ను శాఖలో ఇటీవలి జరిగిన విశేషమైన పరిణామాలను వివరించారు. ఈ ఫైలింగ్ చేయడం, వివిధ డిజిటలైజేషన్ ప్రక్రియలు , ముందుగా పూరించిన రిటర్న్‌లలో ప్రతిబింబించే ఆర్థిక సమాచారాన్ని సేకరించడం, వార్షిక సమాచార వ్యవస్థ ద్వారా డేటా సేకరణ, అప్పీళ్ల దాఖలు మొదలైన చర్యలు ఆదాయపు పన్ను కార్యాలయాన్ని సందర్శించకుండా పన్ను చెల్లింపుదారుల సౌకర్యార్థం తీసుకున్న వివిధ ప్రాసెస్ ల గురించి వివరించారు.



ఐటి తగ్గింపు/మినహాయింపుల యొక్క నిజమైన క్లెయిమ్ గురించి విశాఖ ఉక్కు కర్మాగారం యొక్క సిబ్బందికి అవగాహన కల్పించడానికి తగిన సలహాను జారీ చేయడానికి మరియు పన్ను చెల్లింపుదారుల సేవల గురించి అవగాహన కల్పించడానికి విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ యొక్క కార్పొరేట్ సంస్థ ఆర్ఐఎన్ఎల్ యొక్క అధికారులు/ఉద్యోగులను చేరుకోవడానికి ఆదాయపు పన్ను శాఖలో ఇటీవలి పరిణామాలు, శాఖ చేపట్టిన ఫ్లాగ్‌షిప్ పథకాలలో భాగం గా ఈ కార్యక్రమం నిర్వహించబడింది.

విశాఖ ఉక్కు కర్మాగారం యొక్క

(మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

## ఈ బడ్జెట్ ఎలా ఉండబోతోంది?

అన్నారు. అలాగే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2014 నుంచి దేశం ఆర్థిక సంస్కరణల బాటలో ముందుకు సాగుతోందని, కొత్త ఎన్డీయే ప్రభుత్వంలోనూ ఈ దిశగానే కృషి కొనసాగుతుందని చెప్పారు.

ఈసారి సీతారామన్ మధ్యతరగతి వారికి అనుకూలంగా ఉండే బడ్జెట్ సమర్పిస్తారని భావిస్తున్నారు. ఏది ఏమైనా ఈ ఏడాది హర్యానా, జార్ఖండ్, మహారాష్ట్రలలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. అటువంటి పరిస్థితిలో ఆర్థిక లోటు గురించి ఆందోళనతో పాటు సామాన్య ప్రజలకు ఉపశమనం కల్పించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టవచ్చు.

## మైక్రోసాఫ్ట్‌తో సంప్రదించాం.. సర్వర్ల అంతరాయంపై కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్

దేశంలో విస్తారా, ఇండిగో, స్పైస్‌జెట్, అకాసా వంటి విమానాయన సంస్థలపై ఈ అంతరాయం తీవ్ర ప్రభావం చూపుతోంది. చెక్ ఇన్‌కు సంబంధించిన సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయి. విమానయాన సంస్థలు ప్రస్తుతం ప్రయాణికులకు మాన్యువల్‌గానే టికెట్లను జారీ చేస్తున్నాయి. కాగా అంతరాయంపై మైక్రోసాఫ్ట్ సైతం అధికారికంగా ప్రకటించింది. నిరంతరం సేవలను మెరుగుపరుస్తున్నామని మైక్రోసాఫ్ట్ తెలిపింది. సమస్యను సరిదిద్దేందుకు అనేక బృందాలు పని చేస్తున్నాయని, ఇందుకు గల కారణాలను తెలుసుకుంటున్నామని తెలిపింది.

## 7.3 తీవ్రతతో వణికించిన పెను భూకంపం

ముందు జాగ్రత్త చర్యలను తీసుకున్నారు.

తైవాన్ రాజధాని శాంటియాగోకు ఉత్తర దిక్కున అర్జెంటీనా- బొలీవియా సరిహద్దుల్లో గల శాన్ పెడ్రో డీ అటకామా ప్రాంతాన్ని భూకంప కేంద్రంగా గుర్తించినట్లు యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే తెలిపింది. అటకామాకు ఈశాన్య దిక్కున 41 కిలోమీటర్ల దూరంలో చిలీ కాలమానం ప్రకారం రాత్రి 9:51 నిమిషాలకు భూమి ప్రకోపించినట్లు వివరించింది.

రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 7.3గా రికార్డయింది. ఉపరితలం నుంచి 12 కిలోమీటర్ల లోతున ఫలకాల్లో సంభవించిన పెను కదలికల వల్ల భూమి ప్రకోపించింది. భూకంప కేంద్రానికి 265 కిలోమీటర్ల దూరంలో ఉన్న అతిపెద్ద తీర ప్రాంత నగరం ఆంటోఫాగస్టాలో కొన్ని భవనాలు బీటలు వారాయంటే దీని తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చైసుకోవచ్చు.

దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీని తీవ్రతకు తీర ప్రాంతం అల్లకల్లోలమైంది. అలలు ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి. ముందుజాగ్రత్త చర్యగా అధికారులు తీర ప్రాంతాలను ఖాళీ చేయించారు.

చిలీలో భూకంపాలు సాధారణమే గానీ ఈ స్థాయి తీవ్రతతో రావడం కొన్ని సంవత్సరాల తరువాత ఇదే తొలిసారి. భూమి తరచూ ప్రకంపించే రింగ్ ఆఫ్ దేశాల జాబితాలో ఉంది చిలీ. బొలీవియా, చిలీ, ఈక్వెడార్, పెరూ, కోస్టారికా, గ్వాటెమాల, మెక్సికో, అమెరికా, కెనడా, రష్యా, జపాన్, ఫిలిప్పీన్స్, ఇండొనేషియా, న్యూజిలాండ్, అంటార్కిటికా దేశాలు రింగ్ ఆఫ్ ఫైర్ లిస్టులో ఉన్నాయి.

## ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడండి: సీఎం

గోదావరి కట్టలు బలహీనపడ్డాయని.. వాటిపై దృష్టి పెట్టాలని తెలిపారు. ఇరిగేషన్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. విపత్తులు వచ్చినప్పుడే సమర్థత బయటపడుతుందని చెప్పారు. అధికారులు పూర్తి అప్రమత్తంగా, డైనమిక్‌గా పని చేయాలని చంద్రబాబు సూచించారు.

## ముస్తాబాద్ బాబా దేవాలయంలో ఈనెల 21న గురుపూర్ణిమ వేడుకలు

కార్యక్రమం జరుగుతాయని ఆలయ చైర్మన్ పద్మావతి తెలిపారు. యాజ్ఞక బ్రహ్మ శ్రీకరం మురళీ శర్మ, ఆలయ అర్చకులు ఇటికాల నాగ పవన్ కుమార్ శర్మల ఆధ్వర్యంలో పూజాభిషేక కార్యక్రమాలు జరగనున్నాయని ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని చైర్మన్ పద్మావతి కోరారు.

## గిరి ప్రదక్షిణ కార్యక్రమం విజయవంతం కావాలి

తగిన ఏర్పాట్లుచేయాలని అన్నారు. సింహగిరి ప్రదక్షిణ ఏర్పాట్లన్నీ పక్కాగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. దేవస్థానం సిద్ధం చేసిన ప్రణాళికను పరిశీలించిన ఆయన అధికారులు బాధ్యతగా వ్యవహరించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్పష్టం చేశారు.

## జగన్నాథ స్వామి ఉత్సవాల ఆదాయం రూ.19.80 లక్షలు

నగరపాలక సంస్థ వారికి, పోలీస్ శాఖ వారికి, రోడ్లు భవనాల శాఖ వారికి, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారికి, టెలిఫోన్ శాఖ వారికి, పత్రిక మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులందరికీ మా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## విశాఖపట్నం ఉక్కు కర్మాగారం లో పన్ను చెల్లింపుదారుల ఔట్రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆదాయపు పన్ను శాఖ'

శ్రీ వి శాంత కుమార్, సిజిఎం (ఎఫ్ & ఎ) & డిపార్ట్‌మెంట్ (ఫైనాన్స్ అండ్ అకౌంట్స్) హెడ్, ప్రసంగిస్తూ ఆర్ఐఎన్ఎల్ ఉద్యోగులు ఐటి రిటర్న్‌లను సమర్పించడంలో అప్‌డేట్ పొందడానికి ఆదాయపు పన్నుశాఖ అధికారులతో ఇంటరాక్ట్ అవ్వడానికి ఇది మంచి అవకాశం అని అన్నారు.

తరువాత, ఆదాయపు పన్ను శాఖకు చెందిన సీనియర్ అధికారులతో కూడిన ప్యానెల్ ఆదాయపు పన్నుకు సంబంధించిన విషయాలలో కార్యక్రమంలో పాల్గొన్నవారు లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేసింది.

# ఏపీఐఐసీ భూముల పై సమగ్ర నివేదికను ఇవ్వాలి



**విజయనగరం:** ఏపీఐఐసీ కి కేటాయించిన భూముల పై సమగ్ర నివేదికనివ్వాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ తెలిపారు. క్లియర్ గా ఉన్న భూములను ఏపీఐఐసీ కి అప్పగించాలని, మిగిలిన భూముల వివరాలను , ప్రస్తుతం వాటి స్టేటస్ ను తెలుపుతూ వారం రోజుల్లో నివేదికనివ్వాలని తెలిపారు. శుక్రవారం కలెక్టర్ తన ఛాంబర్ లో ఏపీఐఐసీ అధికారులు, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇదివరకు ఏపీఐఐసీ కు కేటాయించిన 250 ఎకరాల భూముల ను ఏ విధంగా అభివృద్ధి చేసిందీ , ఎలాంటి చర్యలు తీసుకున్నది ఆ శాఖ అధికారులను అడిగారు. రెవిన్యూ అధికారులతో మాట్లాడుతూ ఏపీఐఐసీ వారికి భూముల రివైజ్డ్ రేట్లను తెలియజేస్తూ లేఖ రాయాలని తెలిపారు. ఏపీఐఐసీ కు వినియోగపడని, వారు చెల్లింపులు చేయని భూములను విత్ డ్రా చేసుకోవాలని తెలిపారు. భూములు ఇచ్చే పరిస్థితి లేని చోట వాస్తవ పరిస్థితులను తెలియజేయాలని అన్నారు. 15 రోజుల్లో మరల సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఈ లోపల మొత్తం భూముల పై నివేదికలు ఇవ్వాలని తెలిపారు.

ఈ సమావేశంలో జె.సి కార్తీక్, ఆర్.డి.ఓ లు సూర్య కళ, శాంతి, సాయి శ్రీ, తహశీల్దార్లు, ఏపీఐఐసీ అధికారులు పాల్గొన్నారు.

# పాలటెక్నిక్ విద్యార్థినులకు ఉపకార వేతనాలు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక ప్రభుత్వ మహిళ పాలిటెక్నిక్ కళాశాల కు చెందిన 44 మంది విద్యార్థినులకు ప్రతిభ ఆధారం గా ఉపకార వేతనాలు అందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ మురళీ కృష్ణ తెలిపారు. స్థానికం గా శుక్రవారం విడుదల చేసిన పత్రిక ప్రకటన లో ఆయన పేర్కొంటూ వివిధ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను గుర్తించి వారికి అఖిల భారత సాంకేతిక విద్యా సంస్థ(ఏఐసిటిఈ) ప్రతి ఏడాది ఉపకార వేతనాలను అందజేస్తుందని ఆయన పేర్కొన్నారు. 2023-25 విద్యా సంవత్సరం కు గాను తమ కళాశాల నుండి 44 మంది విద్యార్థినులు ప్రతిభ ఆధారిత ఉపకార వేతనాలు పొందడం చాలా గర్వకారం అని ఆయన పేర్కొన్నారు. వీరు ఏడాదికి 50 వేల రూపాయిల చొప్పున్న 3 సంవత్సరములకు గాను 1లక్ష 50 వేల రూపాయిలు ఉపకార వేతనాలు పొందానున్నారని, అలాగే గతం లో ఉపకార వేతనాలకు అర్హులయిన 96 మందికి కూడా ఉపకార వేతనాలు పునరుద్ధరణ అయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భం గా కళాశాల ఆవరణలో శుక్రవారం జరిగిన కార్యక్రమం లో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది ఎంపికయిన విద్యార్థిను లను అభినందించారు.

## గుంటూరుకు ప్రపంచ స్థాయి ఫర్నిచర్‌ను తీసుకువచ్చిన రాయల్‌ఓక్ ఫర్నిచర్ , ఆంధ్రప్రదేశ్‌లో తమ కార్యకలాపాలను విస్తరించింది!

**గుంటూరు, (విశాఖ సమాచారమ్):** భారతదేశంలోని ప్రముఖ ఫర్నిచర్ బ్రాండ్ అయిన రాయల్ ఓక్ ఫర్నిచర్, ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరులో తమ కొత్త స్టోర్‌ను ప్రారంభించింది. ఈ స్టోర్ వినియోగదారుల సంపూర్ణ ఫర్నిచర్ అవసరాలకు ఏకీకృత పరిష్కారంగా రూపొందించబడింది. కస్టమర్‌లు తమ కలల ఇంటిని సులభంగా సృష్టించుకోవడానికి అంతిమ గమ్య స్థానంగా ఇది ఉపయోగపడుతుంది. ఈ స్టోర్ ప్రారంభం, ఆంధ్రప్రదేశ్‌లో బ్రాండ్ యొక్క 15వ స్టోర్‌గా గుర్తించబడింది, ఇది గుంటూరు నివాసితులకు అద్భుతమైన అంతర్జాతీయ ఫర్నిచర్ ను ఎంచుకునే అవకాశం అందించటంతో పాటుగా తమ ఇళ్లను మరింత ఆకర్షణీయంగా మార్చుకునే అవకాశాన్ని అందిస్తుంది. రాయల్ ఓక్ ఫర్నిచర్ ఈ ప్రాంతంలో విలాసవంతమైన ఫర్నిచర్ కు పర్యాయపదంగా మారింది. ఈ కొత్త స్టోర్ కస్టమర్‌లు తమ నివాస ప్రాంగణాలను సమూలంగా మార్చ డానికి ఒక ప్రత్యేక మార్గంగా ఉపయోగపడుతుంది.

దాదాపు 16,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ స్టోర్‌లోని ప్రతి అంతస్తు బ్రాండ్ యొక్క ట్రేడ్‌మార్క్ కంట్రీ కలెక్షన్‌కు అనుగుణంగా రూపొందించబడింది, ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఫర్నిచర్ అద్భుతాలను అందిస్తుంది. సందర్శకులు బ్రాండ్ యొక్క మలేషియా, ఇటాలియన్, అమెరికన్ మరియు ఎంపరర్ కలెక్షన్‌ల ద్వారా ప్రపంచాన్ని చుట్టవచ్చు, ఇది ఎలాంటి ఇంటిని అయినా సమున్నతం చేయడానికి ఫర్నిచర్ మరియు హోమ్ డెకర్‌ల యొక్క వినూత్నమైన సింఫొనీని ఖచ్చితంగా అందిస్తుంది. కొత్తగా ప్రారంభించబడిన స్టోర్ గుంటూరు నివాసితులకు సరసమైన ధరలలో , హై-ఎండ్ ఫర్నిచర్ పీస్ ల ద్వారా లగ్జరీ ప్రపంచాన్ని అన్వేషించడానికి సరైన అవకాశాన్ని అందిస్తుంది.

ఈ స్టోర్ 10,000ం ఫర్నిచర్ పీస్ లను అందిస్తుంది, రిక్లైనర్లు మరియు లివింగ్ రూమ్ కోసం కాఫీ టేబుల్‌లు, స్టడీ టేబుల్‌లు మరియు అంతిమ కార్యస్థలాన్ని సృష్టించడానికి ఆఫీసు కుర్చీలు, విశ్రాంతిగా నిద్రించడానికి బెడ్‌లు మరియు పరుపులు మరియు పెరటి అందాలను మార్చడానికి అవుట్‌డోర్ ఫర్నిచర్ ఉంటాయి.

## భారత్‌లో తొలి టూరిజం ఇండెక్స్ ఫండ్‌ను ఆవిష్కరించిన టాటా అసెట్ మేనేజ్‌మెంట్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మ్యుచువల్ ఫండ్ పరిశ్రమలో అగ్రగామి అయిన టాటా అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ తాజాగా దేశీయంగా తొలి టూరిజం ఇండెక్స్ ఫండ్‌ను ఆవిష్కరించింది. నిఫ్టీ 500లోని కంపెనీలు ఇందులో భాగంగా ఉంటాయి. నిఫ్టీ ఇండియా టూరిజం ఇండెక్స్ (TRI అంటే టోటల్ రిటర్న్ ఇండెక్స్)కు టాటా నిఫ్టీ ఇండియా టూరిజం ఇండెక్స్ ఫండ్ అనుగుణంగా ఉంటుంది.

దేశీయంగా ట్రావెల్, టూరిజం, హాస్పిటాలిటీ రంగాల్లో వేగంగా ఎదుగుతున్న కంపెనీల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఇన్వెస్టర్లకు అవకాశాలు కల్పించేలా ఈ ఓపెన్-ఎండెడ్ ఇండెక్స్ ఫండ్ తీర్చిదిద్దబడింది. ఈ సూచీలోని కంపెనీలు తమ తమ విభాగాల్లో అగ్రగాములుగా ఉన్నాయి. అలాగే, పెరుగుతున్న డిస్పోజబుల్ ఆదాయ స్థాయులు, మారుతున్న భారతీయ వినియోగదారుల అభిరుచులు, స్థిరంగా పెరుగుతున్న విచక్షణాయుత వ్యయాలు వంటి అంశాలతో ప్రయోజనం పొందుతున్నవిగా ఉన్నాయి.

"డిస్పోజబుల్ ఆదాయాలు పెరగడం, అలాగే హైవే కనెక్టివిటీ మెరుగుపడటం, రైల్వేలో సౌకర్యాలు మరియు వేగం మెరుగుపడటం, కొత్తగా అనేక విమానాశ్రయాలు రావడం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి పరమైన అంశాలు ప్రయాణాలను సులభతరంగా, వేగవంతంగా, సురక్షితంగా మారుస్తున్నాయి. దేశీయంగా ఏవియేషన్, హోటల్స్, రెస్టారెంట్లు, ట్రావెల్ విభాగాలు గణనీయంగా వృద్ధి చెందుతుండటాన్ని మనం చూస్తున్నాం. ఇవన్నీ కూడా టూరిజం విభాగానికి ప్రయోజనకరమైనవే. తీర్థయాత్రలు కావచ్చు లేదా వ్యాపారం, వైద్యంపరమైన ప్రయాణాలు కావచ్చు.

# సంగివలస చెరువును పరశీలించిన ఎం ఎల్ ఏ గంటా శ్రీనివాసరావు





**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి జోన్ 2 వ డివిజన్ స్థానిక తగరపువలస పరిధి సంగివలస వద్ద గల చెరువును భీమిలి ఎం ఎల్ ఏ గంటా శ్రీనివాసరావు శుక్రవారం పరశీలించారు. గురువారం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం వల్ల సంగివలస చెరువు పొంగి ఆ నీరు రోడ్ల పైకి పారడం తో విషయం తెలుసుకొన్న ఆయన చెరువు ప్రాంతాన్ని పరశీలించారు. ఈ సందర్భం గా స్థానిక ప్రజలు చిన్న చినుకులు పడినా చెరువు పొంగి రోడ్లపైకి నీరు చేరిపోవడం, అలాగే సర్వీ రోడ్ మునిగి రాకపోకలకు ఇబ్బంది అవుతుందని ఎం ఎల్ ఏ కు వివరించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ చెరువుకు ఆనుకొని బ్రిడ్జి వద్ద దివిస్ వారు కొన్ని అభివృద్ధి కార్యక్రమంలను చేపట్టారని, అయితే చెరువు వద్ద అక్రమంగా ఫెన్సింగ్ కట్టారని ఆయన అన్నారు. అయితే అధికారులు సమస్య ను గుర్తించి ఇటు ప్రజలకు, వాహనదారులకు, అటు రైతులకు ఇబ్బందులు లేకుండా చేయాలని సూచించారు తుఫాన్ కారణం దృష్ట్యా తీర ప్రాంతాల్లో తీసుకోవలసిన జాగ్రత్తల పై జిల్లా కలెక్టర్ తో మాట్లాడడం జరిగిందని ఆయన అన్నారు. ఆయన వెంట ఉన్న వారిలో 2 వ డివిజన్ కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి తెలుగుదేశం , జనసేన పార్టీల భీమిలి నియోజకవర్గ ఇంచార్జీలు కోరాడ రాజబాబు,డాక్టర్ పంచకర్ల నాగ సందీప్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, కొక్కిరి అప్పన్న తమ్మిన సూరిబాబు, చోడిపల్లి సాయి జయ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

| పంచాంగం | శనివారం 20-07-2024<br>క్రోధి నామ సంవత్సరము<br>దక్షిణాయణం, గ్రీష్మరుతువు<br>ఆషాఢ మాసం |
|---|---|
| తిథి | : శు. చతుర్దశి సా. 05.20 |
| నక్షత్రం | : పూర్వాషాఢ రా. 02.25 |
| వర్జ్యం | : ప. 12.05 ల 01.40 |

# టి నగరపాలెం లో ఉచిత వైద్య శిబిరం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి మండలం టి నగరపాలెం లో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటైనది. వైజాగ్ మెడికవర్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరాన్ని గ్రామ సర్పంచ్ పాట్నూరు ఛాయా గౌతమి ప్రారంభించారు. కార్యక్రమం లో పాల్గొన్న గుండె, ఊపిరితిత్తుల వైద్యులు సుమారు 100 మంది రోగులను పరీక్షించి వారికిఉచితం గా మందులను అందజేశారు. కార్యక్రమం లోపాట్నూరు చంద్రశేఖర్ రావు,గ్రామ పంచాయితీ సభ్యులు పూసర్ల రామారావు యాదవ్ మంగరాజు, రమణ, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 21 న ఉచిత రక్తదాన శిబిరం

**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక బ్యాంక్ కోలనీ వద్ద గల సన్ స్కూల్ ఆవరణలో ఈ నెల 21(ఆదివారం) న 24 వ ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్థానికం గా శుక్రవారం విడుదల చేసిన పత్రిక ప్రకటన లో వారు పేర్కొంటూ భీమిలి నీడి వెల్ఫేర్ అసోసియేషన్ మరియు యరబాల ఛారిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న రక్తదాన శిబిరం లో రక్త దాతలు పాల్గొని విజయవంతం చేయాలని, రక్త దాతలకు బహుమతులు ఈయనున్నామని, మరిన్ని వివరాలకు 986441140, 8500264289 నంబర్లకు సంప్రదించాలని వారు కోరారు. ప్రకటన చేసిన వారిలో భీమిలో నీడి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కైతపల్లి శ్రీనివాస్, యరబాల ఛారిటీ అధ్యక్షులు యరబాల అనిల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ జిల్లాలో కంట్రోల్ రూంలు : మంత్రి అనిత




అమరావతి : ఎపిలో భారీ వర్షాలు కురుస్తోన్న వేళ అధికారులు ప్రతీ జిల్లాలో కంట్రోల్ రూంలను ఏర్పాటు చేశారు. వర్షా నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశానుసారం మంత్రి అనిత అధికారులను అప్రమత్తం చేశారు. వర్షాలకు వాగులు, వంకలు పోటెత్తుతున్నాయి. బ్యారేజీల వద్ద నీటమట్టం స్థాయి పెరుగుతోంది. పలు చోట్ల రాకపోకలు స్తంభించాయి. దీంతో ప్రజలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ముఖ్యంగా వరద ఉధృతి ఎక్కువగా ఉన్న ఏలూరు, అనకాపల్లి జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి వారు తీసుకుంటున్న చర్యలపై మంత్రి అనిత వివరాలు అడిగారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి జిల్లాలో కంట్రోల్ రూములను ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా మంత్రి అనిత వేంకటేశ్వరుడి దర్శనం కోసం శుక్రవారం అలిపిరి మార్గంలో కాలినడకన తిరుమలకు వెళ్లారు.

# 21న గురు పౌర్ణమి వేడుకలు



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 21న అనగా ఆదివారం బుచ్చియ్యపేట మండలం, విజయరామరాజు పేట గ్రామంలో వెలిసి ఉన్న శ్రీషిరిడి సాయిబాబా ఆలయం వద్ద గురు పౌర్ణమి వేడుకలు బాబా ఆలయ వ్యవస్థాపకులు దొడ్డి వెంకట ముత్యాల నాయుడు (పెదబాబు) ఆధ్వర్యంలోఘనంగా జరగనున్నాయి. బాబా గారిని శనివారం సాయంత్రం శుద్ధి చేసి నూతన వస్త్రాలంకరణ జరిపి విశేషంగా అలంకరిస్తారు. ఆదివారం ఉదయం నుండి రాత్రి వరకు ప్రత్యేక పూజలు, అర్చనలు, పాలాభిషేకం, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన నిర్వహిస్తారు. ఆలయానికి వచ్చిన భక్తులకు బాబా దర్శన భాగ్యం కల్పించి తీర్థం ఇచ్చి, పులిహోర ప్రసాదం, రవ్వనూక ప్రసాదం (స్వీట్) అందజేస్తారు. సాయంత్రం 4 నుండి కోలాటం, తీన్మార్, భారీ బాణాసంచాతో శ్రీవిఘ్నేశ్వర స్వామిని, శ్రీషిరిడి సాయిబాబా వారిని, శ్రీదత్తాత్రేయ స్వామిని తిరువీధి ఉత్సవంలో భాగంగా విజయరామరాజుపేట పురవీధుల్లో పల్లకీలో ఊరేగించి అనంతరం ఆలయంలో బాబా వారికి ఉయ్యాల సేవ, పవళింపు సేవ నిర్వహిస్తారు. భక్తులు, ముఖ్యంగా సాయి భక్తులు ఆలయానికి విచ్చేసి బాబా కృప పొందాలని బాబా ఆలయ వ్యవస్థాపకులు, ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు కోరారు.

# విశాఖ సమాచారమ్

శనివారం 20-07-2024


## తెలుగు భాష ఆవిర్భావము

భాష అంటే ఏమిటి? అది ఎలా పుట్టింది? తెలుగు భాష ఎలా పుట్టినది? ప్రశ్నకు సమాధానం

సాహిత్యంలోకి ప్రవేశించేముందు భాష అంటే ఏమిటి ? అది ఎలా పుట్టింది? వంటి విషయాలు కూడా తెలుసుకుని ఆ తర్వాత సాహిత్యంలోకి ప్రవేశించడం ఎంతైనా అవసరం. దాంతోపాటు మన మాతృభాష పుట్టు పూర్వోత్తరాల గురించి తెలుసుకోవలసిన ఆవశ్యకత కూడా మనకుంది కాబట్టి తెలుగు భాష ఎలా ఆవిర్భవించిందీ వంటి విషయాలను కూడ తెలుసుకుని ఆ తర్వాత అసలైన సాహిత్యంలోకి అడుగుపెడదాం. ముందుగా

**భాష అంటే ఏంటి?**

మనసులోని భావనను బహిర్గతపరచే సాధనం భాష. స్పష్టమైన ఉచ్ఛారణతో అభిప్రాయాన్ని ఎదుటి వ్యక్తికి అర్థమయ్యేట్లు చెప్పగలగడమే భాషకు నిర్వచనం. భాషకు మాటలతో అవసరం లేదు. సైగల ద్వారా అభిప్రాయాన్ని తెలియజేయడం కూడా భాషే అవుతుంది. మాట వినబడనంత దూరంలో ఉంటే మనం సంజ్ఞలు చేస్తాము కాబట్టి అదికూడా భాషయేకదా. బధిరులకు ఉన్న భాష సంజ్ఞలేకదా ఐతే మానవ జాతి ఆవిర్భావం నాటికీ, ఆధునిక మానవునికీ భాషలో చాలా మార్పు వచ్చింది. మనిషి అవసరాలలో పెరిగిన మార్పులు, అభిప్రాయ వ్యక్తీకరణలో చోటుచేసుకున్న ఉత్సాహం, ఉత్సుకత, భావోద్వేగాల సమ్మేళనం మాటల ఆవిర్భావానికి కారణభూత మయ్యింది.

విశ్వావిర్భావ క్రమంలో ఇదో అద్భుతం. భాష పుట్టకముందున్న మనిషి మనుగడకీ,భాషల ఏర్పాటు తర్వాత మనిషి మనుగడకీ చేతల్లో కొలవలేనంత వ్యత్యాసముంది. అది ఆధునిక మానవునిచే అత్యద్భుత విన్యాసాలు చేయించింది. సరికొత్త ప్రపంచం ఏర్పాటుకు కారణమయ్యింది.

భాష ఎలా పుట్టిందనడానికి సరియైన నిర్వచనం లేదు. సమగ్రమైన సిద్ధాంతం కూడా లేదు. కాని ప్రపంచంలో ఇప్పటివరకు దాదాపు 2900 భాషల వరకు ఉన్నాయి. ఒక్క భారతదేశంలోనే 200 వరకు భాషలున్నాయి. వాటిలో ఉత్తర భారత దేశంలోని భాషలను ఆర్య భాషలనీ, దక్షిణ భారతదేశంలోని భాషలను ద్రావిడ భాషలనీ అంటారు.

**తెలుగు భాష విషయానికి వస్తే**

సంస్కృత త్రిలింగ శబ్దభావమైన ప్రాకృత తిరిలింగ నుండి లేదా సంస్కృత త్రికళింగ శబ్దభావమైన తి అలింగ (ప్రాకృతం) పదం నుండిగానీ లేదా రెండు విధాలుగానూ వచ్చి ఏకరూపతనొందడంవలన కాని "తెలుగు" శబ్దం ఏర్పడి ఉండవచ్చని గంటి జోగి సోమయాజి గారు తెలిపారు. "తెలుగు" దిగ్వాచి అని వీరు నిరూపించారు. తెలుగు శబ్దమునుండి తెనుగు శబ్దంగాని, తెనుగు శబ్దం నుంది తెలుగు శబ్దం గానీ ఏర్పడి ఉండవచ్చని భాషా వికాసకర్తలు తెలిపారు.

"తలైంగు" జాతి వారి భాష కాబట్టి తెలుంగు అని కొందరి అభిప్రాయం. "తలైంగు" అంటే తల స్థానాన్ని ఆక్రమించినవారు అనగా నాయకులు అని అర్థం.

"తెలుంగు" అంటే తెల్లగా, స్పష్టంగా ఉండే భాష అని మరో భావన ఉంది. "తెన్ను" అంటే దారి కాబట్టి తెనుంగు అంటే దారిలో ఉండే వారి భాష దారి అంటే ఆర్యులు దక్షిణాపథం అని వ్యవహరించే ప్రాంతం.

"తెన్" నుంచి తెనుగు వచ్చిందని కొందరి అభిప్రాయం. "తెన్" అంటే దక్షిణ దిక్కు. దక్షిణ ప్రాంతానికి చెందిన భాష కాబట్టి "తెనుగు" అయ్యిందని ఎక్కువమంది అంగీకరిస్తున్నారు.

ఐతే "త్రినగ" నుంచి తెనుగు ఏర్పడిందని మరికొంద రంటారు. శ్రీకాళహస్తి, శ్రీశైలం, మహేంద్రగిరి అనే మూడు కొండలు గల ప్రదేశంగా "త్రినగ" శబ్దం ఏర్పడిందంటారు.

మరికొందరు మన ప్రాంతనికి పూర్వం త్రిలింగ దేశం అనే పేరుండేదనీ, శ్రీశైలం, శ్రీకాళహస్తి, దక్షారామం అనే మూడు పుణ్య క్షేత్రాల్లో గల మూడు శివ లింగాల ఆధారంగా త్రిలింగ-తి అలింగ-తెలింగ, తెలుగు అయ్యిందని చెబుతారు.

విద్యానాధుడు అను సంస్కృత కవి మొట్టమొదటి సారిగా "త్రిలింగ" పదాన్ని వాడారు. త్రికళింగ నుంచి తెలుగు పదం వచ్చిందని చిలుకూరి నారాయణరావు గారు, తేనె ం అగు = తెనుగు అని గ్రియర్సన్, తలైంగ్ జాతినుంచి తెలుగు ఏర్పడిందని ఖండవల్లి లక్ష్మీ రంజనం, తెలుగు శబ్దమే త్రిలింగగా సంస్కృతీకరణకు లోనైందని కొమర్రాజు లక్ష్మణరావు పేర్కొన్నారు. తెళ్ంగు = తెలుగు అనే అభిప్రాయం కూడా ఉంది. నన్నె చోడుడు, పాల్కురికి సోమనలు తెనుగును భాషాపరంగా వాడారు.

ఐతే తెలుగు శబ్దం తెనుగు శబ్దానికి రూపాంతరమే అనీ ఈ తెలుగు శబ్దం త్రిలింగ లేదా త్రికళింగ శబ్ద భాగం కాదనీ జి.ఎన్. రెడ్డి నిరూపించారు.

పోర్చుగీసు వాళ్ళు 16, 17 శతాబ్దాలలో హిందువును జెంతూ అని పిలిచేవారు. జెంతూ అంటే అన్య మత స్థుడు. అంటే క్రైస్తవేతరుడు అని అర్థం. మొట్టమొదట్లో వీళ్ళ వ్యాపారాలు ఎక్కువగా తెలుగు వాళ్ళతోనే జరిగేవి కాబట్టి జెంతూలంటే తెలుగు వారు అని స్థిరపడిపోయింది. తెలుగుభాషను వాళ్ళు జెంతూ భాష అని పిలిచేవారు. తమిళ, కన్నడ పుస్తకాల్లోనూ, శాశనాల్లోనూ "వడుగ", "వడగ", "తెలింగ", తెలుంగు" అనే విధంగా పేర్లు కనిపిస్తాయి. ఐతే ఎక్కువగా వాడే పేర్లు మాత్రం ఆంధ్ర, తెలుగు, తెనుగు.

# కాలుష్యం నుంచి కాపాడండి

### టీడీపీ దక్షిణ నేత సుధాకర్ కి వినతి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ దక్షిణ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ శ్రీ సీతం రాజు సుధాకర్ కి 35 వ వార్డ్లో ఉన్న పలు సమస్యలపై వినతి పత్రం అందజేయడం జరిగినది. ఆర్ కే బీచ్ రోడ్ వద్ద గల సుధాకర్ కార్యాలయంలో ఆయనను కలిసి వినతి పత్రం సమర్పించారు. సుమారు నెల రోజుల నుంచి విశాఖ పోర్టు ట్రస్ట్ ట్రాన్స్ పోర్ట్ ఓపెన్ పబ్లిక్ రోడ్లపై రోజూ రాత్రి పది గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లోడు వేసుకొని టిప్పర్లు లారీ డ్రైవర్ లు ప్రజలను భయభ్రాంతులను చేస్తూ ఓవర్ స్పీడ్ తో రోడ్లన్ని గతుకుల గా పాడు చేస్తూ, ఆ లోపల ఉన్న లోడు పై యాష్ అవన్నీ కూడా ఎగిరి దక్షిణ నియోజకవర్గం 35 వార్డులో ఉన్న ఇల్లపై పడి చాలా కాలుష్యంగా తయారవడం జరుగుతున్నది. దీని వలన త్రాగే నీరు తినే తిండి మొత్తం కాలుష్యభరితమై ప్రజల ఆరోగ్యాలు ప్రజల ప్రాణాలు ఇబ్బందికరంగా తయారవు తున్నాయి. దయచేసి సమస్యను వెంటనే పరిష్కారం చేయవలసిందిగా ప్రజా సేవకుడు , జీవీఎంసీ 35వ కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు కోరారు.

# భారత్‌లో హానర్ 200 సిరీస్ ఆవిష్కరణ




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** హానర్ భారతీయ మార్కెట్ లో దాని పోర్ట్ఫోలియో ని విస్తరిస్తుంది. ఇది హానర్ 200 సిరీస్ లాంచ్ చేసింది. ఈ సందర్భంగా హెచ్ టెక్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సీపీ ఖండేల్వాల్ మాట్లాడుతూ ఇది నెంబర్ లైన్ అప్ లో ఇది చాలా గొప్పదన్నారు. హానర్ 200 ప్రో 5జీ, హానర్ 200 5జీ తో పాటు ఇది పవర్, సృజనాత్మకత ఫీచర్స్ ని పుష్ చేస్తుందన్నారు. వినియోగదారు లకు అత్యధిక పనితీరు ని అందిస్తూ ఏఐ పవర్ చేసిన కొన్ని పోర్ట్రైట్ సమ ర్థ్యాలను కూడా అందిస్తుం దన్నారు. ఇది మెరుగైన డిస్ప్లే లను, ఎన్నడూ చూడని హార్డ్వేర్ పనితీరు ని, వినియో గదారులకు మెరుగైన ఏ ఐ అనుభవా లను కూడా అందిస్తుందని తెలిపారు.

హానర్ 200 ప్రో 5జి రెండు అందమైన రంగులలో అనగా ఓషియన్ సియాన్ మరియు నలుపు రంగులలో అందుబాటులో ఉంటుంది మరియు అవి 57,999 రూపాయా లలో అందుబాటులో ఉంటాయి మరియు వాటి అమ్మకం 20 జులై అర్ధరాత్రి 12:00 నుంచి యమజాన్ డాట్ ఇన్, బ్రాండ్ వెబ్సైట్ అయిన- explorehonor.com మరియు మీకు దెగ్గరలో ఉన్న ఇతర ముఖ్యమైన స్టోర్స్ లో అందుబాటులో ఉంటుంది. జులై 20 నుంచి 23 వరకు ఈ స్మార్ట్ఫోన్ ని క్రింది ఆకర్షణీయమైన ఫీచర్స్ తో వినియోగదారులు అందరికీ 8000 రూపాయల తక్షణ తగ్గింపు తో పాటు ఐ సి ఐ సి బ్యాంక్ మరియు ఎస్ బి ఐ బ్యాంక్ కార్డ్ ఉన్న వారు 3000 రూపి యాల తగ్గింపుని పొందవచ్చు మరియు వినియోగదారులు 8,499 రూపా యలు విలువ చేసే హానర్ బహుమతు లను కొన్ని ఎంచుకునే విభాగాల్లో పొందవచ్చు మరియు దానికి బదులు 2000 రూపాయల తక్షణ తగ్గింపు కూపన్ ని కూడా పొందవచ్చు.

హానర్ 200 5జి కూడా రెండు రం గులలో అనగా మూన్లైట్ వైట్ మరియు నలుపు రంగులలో కూడా అందుబా టులో ఉంటుంది. ఈ స్మార్ట్ఫోన్ రెండు రకాలలో అందుబాటులో ఉంటుంది. 12GB+512GB యొక్క ధర 39,999 రూపాయలు మరియు 8GB+256 GB యొక్క ధర 34,999 రూపాయలు. ఈ స్మార్ట్ఫోన్ యొక్క అమ్మకం 20 జులై అర్ధ రాత్రి 12:00 నుంచి యమజాన్ డాట్ ఇన్, బ్రాండ్ వెబ్సైట్ అయిన- explorehonor.com మరియు మీకు దగ్గరలో ఉన్న ఇతర ముఖ్యమైన స్టోర్స్ లో అందుబాటులో ఉంటుంది. జులై 20 నుంచి 23 వరకు ఈ స్మార్ట్ఫోన్ ని క్రింది ఆకర్షణీయమైన ఫీచర్స్ తో అనగా 1000 రూపాయల తక్షణ తగ్గింపు తో పాటు 2000 రూపాయల వరకు బ్యాంక్ ఆఫర్స్ తో పాటు, వినియోగదారులు 8,499 రూపాయలు విలువ చేసే ఉచిత హానర్ బహుమతులను కొన్ని ముఖ్య చానల్స్ ద్వారా లేదా 2000 రూపాయల తక్షణ తగ్గింపు కూపన్ ద్వారా పొందవచ్చు. ఈ ఆకర్షణీయమైన ఆఫర్స్ తో హానర్ 200 5జి (8GB +256GB) రకాన్ని 29,999 రూపా యలకే జులై 20 నుంచి 23 లోపు పొందవచ్చు.

# తీరప్రాంతాల అభివృద్ధికి సి.ఆర్.జెడ్. 2019 నోటిఫికేషన్ దోహదం





విజయనగరం, జూలై 19 : సముద్రతీరప్రాంతాల్లో పర్యాటక రంగ అభివృద్ధికి, యీ ప్రాంతంలో ఇతర అభివృద్ధి పనులు చేపట్టేందుకు తీర నియంత్రణ నోటిఫికేషన్(సి.ఆర్.జెడ్-2019) దోహదపడుతుందని జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం జారీచేసిన తాజా నోటిఫికేషన్ మేరకు జిల్లాస్థాయి కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ ప్లాన్ రూపొందించాల్సి వుందని పేర్కొంటూ, ప్రజలు వ్యక్తంచేసే అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకునే దీనిని రూపొందిస్తారని తెలిపారు. కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ ప్లాన్ రూపకల్పన కోసం రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ తీర నియంత్రణ నోటిఫికేషన్‌పై ప్రజలు వ్యక్తంచేసే అభిప్రాయాలను రాష్ట్ర స్థాయిలో ఏర్పాటైన పర్యావరణ ప్రభావ అంచనా కమిటీకి నివేదించడం జరుగుతుందన్నారు. 2011 నాటి తీర నియంత్రణ చట్టంతో సరిపోల్చి చూసినట్లయితే 2019 నోటిఫికేషన్ అభివృద్ధి పనులు చేపట్టేందుకు, పర్యాటక వసతులు కల్పించేందుకు ఎంతో అనుకూలంగా వుంటుందన్నారు. తీరప్రాంత పరిరక్షణను దృష్టిలో వుంచుకొని తీరప్రాంతంపై ఆధారపడి జీవనాన్ని సాగిస్తున్న వివిధ వర్గాల వారి అవసరాలను పరిగణనలోకి తీసుకుంటూ దీనిని రూపొందించడం జరిగిందన్నారు. ప్రస్తుతం దేశంలో 2011 నాటి సి.ఆర్.జెడ్. నిబంధనలే అమలులో వున్నాయని, 2019 నోటిఫికేషన్‌కు అందరి ఆమోదం లభిస్తే ఇది అమలులోకి వస్తుందన్నారు. తాజా నోటిఫికేషన్ ద్వారా గతంలో కంటే సి.ఆర్.జెడ్. ప్రాంతాన్ని కుదించడం జరిగిందని, తీరానికి మరింత దగ్గరగా బహుళ అంతస్థుల నిర్మాణాలు చేపట్టే అవకాశాలు వుందన్నారు. మత్స్యకారుల ఆవాసాలు కూడా సముద్ర తీరానికి గతంలో కంటే మరింత సమీపంలో ఏర్పాటు చేసుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు.

కాలుష్య నియంత్రణ మండలి ప్రతినిధి సుభాని మాట్లాడుతూ తీర నియంత్రణ నోటిఫికేషన్-2019 వల్ల వివిధ రకాల అభివృద్ధి పనులకు, పర్యాటక వసతులకు, మత్స్యకారులకు లభించే వెసులుబాట్లను వివరించారు. తీర నియంత్రణ చట్టంలో భాగంగా 50 మీటర్ల లోపు, 100 మీటర్లలోపు, 200 మీటర్లలోపు అనుమతించే కార్య కలాపాలను గురించి వివరించారు. కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ సరిత మాట్లాడుతూ జిల్లాలోని తీరప్రాంత అభివృద్ధిలో భాగస్వాములైన వివిధ వర్గాల వారి అభిప్రాయాలను తెలుసుకొని జిల్లా కోస్టల్ మేనేజ్‌మెంట్ ప్లాన్ రూపొందించడం జరుగుతుందన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ద్వారా నియమితులైన కన్సల్టెంట్ సంస్థ ప్రతినిధులు యోగరాజ్, కరుణానిధి సి.ఆర్.జెడ్.2019 లోని అనుకూలాంశాలను వివరించారు.

ఈ సందర్భంగా జిల్లాలోని పూసపాటిరేగ, భోగాపురం మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన మత్స్యకార ప్రజా ప్రతినిధులు తీర నియంత్రణ చట్టంపై తమ అభి ప్రాయాలను తెలిపారు. పలువురు ఎంపిటిసిలు, మాజీ స్థానిక ప్రతినిధులు మాట్లాడుతూ తీరప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న రసాయనిక, ఫార్మా పరిశ్రమల నుంచి విడుదల అవుతున్న కాలుష్య కారక వ్యర్థాల వల్ల సముద్రజలాలు కలుషితమై మత్స్య సంపద తగ్గిపోతోందని, తమ జీవన పరిస్థితులు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలు శుద్ధిచేసిన తర్వాత మాత్రమే సముద్రంలోకి విడిచిపెట్టేలా నియంత్రణ చర్యలు చేపట్టాలని కాలుష్య నియంత్రణ మండలిని వారు కోరారు.

ఈ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో మత్స్యకార ప్రతినిధులు బర్రి చిన్నప్పన్న, మైలపల్లి సింహాచలం, తాత, అప్పలసూర్యనారాయణ, నూకరాజు, ఎంపిటిసి పతివాడ అప్పలనాయుడు తదితరులు మాట్లాడారు.

# అత్యంత వైభవంగా పవిత్రోత్సవాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో ప్రసిద్ధి చెందిన దేముని గుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పవిత్రోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా శుక్రవారం మూడవరోజు ఆలయ ప్రధాన అర్చకులు పులఖండం విజయబాబు, పులఖండం గిరిబాబు ఆధ్వర్యంలో ఆలయ మండపంలో వేద పండితులు చక్రాబ్జమండలార్చన నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో, ఆలయ కార్య నిర్వహణ అధికారి రాజా సులోచన, ఆలయ పర్యవేక్షకులు సకల గోవిందరావు, పులఖండం ప్రసాద్ బాబు, పులఖండం రాజేష్ బాబు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రత్నాకర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన విజయకృష్ణన్ ని తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

అనకాపల్లి జిల్లా ప్రాముఖ్యతను వివరించారు. జిల్లాలో అభివృద్ధికి సంపూర్ణ సహకరం అందిస్తానని తెలిపారు.

## అన్న క్యాంటీన్ల నిర్వహణకు అశోక్‌గజపతి రూ.10వేలు విరాళం



**విజయనగరం:** త్వరలో పునఃప్రారంభం కానున్న అన్న క్యాంటీన్ల నిర్వహణకు, మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు రూ.10వేల విరాళాన్ని అందజేశారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ శుక్రవారం అశోక్‌బంగ్లాకు వెళ్లి ఆయన్ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అశోక్‌గజపతిరాజు రూ.10వేల చెక్కును కలెక్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో అశోక్‌గజపతిరాజు తనయ, విజయనగరం ఎంఎల్ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఇంఛార్జ్ వైస్ ఛాన్సలర్ గా బాధ్యతలు చేపట్టిన ప్రొ॥శశిభూషన్‌రావును అభినందించిన పరిరక్షణ సమితి సభ్యులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంచార్జ్ వైస్ ఛాన్సర్గా పదవీ బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ జి శేషుభూషణ్ రావు గారికి ఆంధ్ర యూనివర్సిటీ పరిరక్షణ సమితి అభినందనలు తెలియజేసింది. ఆంధ్ర యూనివర్సిటీలో ఫ్యూడల్ వ్యవస్థని తలపించే విధంగా మూడింతిల భద్రత విధానాన్ని ఏర్పాటును తొలగించి నందుకు వీసీ గారికి ఈ సందర్భంగా అభినందన తెలియ చేస్తున్నాము మరియు విశ్వవిద్యాలయంలో ఉన్నటువంటి ఉపాధ్యాయుల కొరత తీర్చవలసిందిగా కోరుచున్నాము.

అదే రకంగా ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయానికి ఇన్చార్జి ఉపపులపతిగా నియమితులైన ఆచార్య డివిఆర్ మూర్తి గారికి అభినందనలు తెలియజేస్తున్నాం యూనివర్సిటీలో జర్నలిజం విభాగాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరుచున్నాం ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం సురేష్ మీనన్ రాజేష్ డాక్టర్ ఆశ డాక్టర్ ప్రసాద్ డాక్టర్ మురళి , డాక్టర్ రామచంద్రుడు తదితరులు విసీలకు అభినందనలు తెలియజేసినారు.

## "దాడులు - ప్రతి దాడులు"

దాడులు ప్రతి దాడులు నాడు, నేడు అనివార్యం.

అధికారం లో ఉన్నా ప్రతి పక్షం లో ఉన్నా ఒకరిపై, ఒకరు కక్ష సాదింపులకు చివరకు హత్యలకు పూనుకోవడం సర్వ సామాన్యం. నాయకులు బాగానే ఉంటున్నారు,

సామాన్య కార్యకర్తలు బలై పోతున్నారు. నివారించ లేక పోతున్న పాలకులు, పాలనా వ్యవస్థలు. ఏమిటీ విష, వింత సంస్కృతి? వినాశ కాలమా! పాలన కోసం పోరాటం సముచితమే, అది ఆరోగ్యకరంగా, ఆమోద యోగ్యంగా ఉండాలి, అందరికీ. దాడులతో దడ పుట్టించ వద్దు. ఆప్యాయత తో దరి చేర్చుకోండి. పాలక ప్రతి పక్షాల నడుమ అమాయక ప్రజలను బలి చేయ వద్దు.

అసలు రాజకీయ పార్టీల కార్య కర్తల వ్యవస్థను ప్రక్షాళన చేయవలసిన తరుణం ఆసన్నమైనది. ప్రజాప్రతినిధుల నుండి మెప్పు పొందడానికి, తద్వారా రాజకీయ లబ్ది చేకూర్చు కోవడానికే ఈ అల్లర్లు, ప్రతి ఘటనలు, ఒకరిపై ఒకరు కత్తులు దూసుకోవాడాలు, చివరకు కడదీర్చు కోవడాలు, ఇవి అవసరమా!

ఏ పార్టీ అధికారంలో ఉంటే, పోలీసు వ్యవస్థ వారి కొమ్ము కాయడం పరిపాటి.అసలు కార్యకర్తలు కాదు వారు, ఆయా పార్టీల కిరాయి గూండాలు అనుకోవచ్చు. ఇలాంటి సంస్కృతికి అడ్డు కట్ట వేయలేమా! నిరోధించ లేమా! నివారణ చర్యలు చేపట్టలేమా! పాలక పార్టీ పోలీస్ వ్యవస్థ నిష్పక్ష పాత వైఖరి తో వ్యవహారించాలి.

అప్పుడే ఇటువంటి దుశ్చర్యలను నివారించ వచ్చు. దాడులు ప్రతి దాడులు నడుమ రాజకీయం నిజమైన ప్రజాస్వామ్యం అనిపించుకోదు అని గ్రహించండి.

**డా. నండూరి రామక్రిష్ణ**

# ఊబకాయం వారసత్వంగా వస్తుంది



ప్రపంచవ్యాప్తంగా అతి ఎక్కువ మందిని వేధిస్తున్న ఆరోగ్య సమస్య ఊబకాయం. చిన్న పిల్లల నుంచి పెద్ద వారి వరకు చాలా మంది ఊబకాయంతో బాధపడుతున్నారు. మారిపోయిన జీవనశైలి, ఉదయం నుంచి ఏమాత్రం శరీరాన్ని కదపకుండా ఉండటం, వ్యాయామం చేయకపోవడం, జంక్ ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్స్ ఎక్కువగా తింటుండటం లాంటి కారణాల వల్ల చాలా మంది ఊబకాయం బారిన పడుతున్నారు.

సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం అమెరికాలో 42.4 శాతం మంది ఊబకాయంతో బాధపడుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా సుమారు 650 మిలియన్ల మంది ఊబకాయం కలిగి ఉన్నారు.

ఊబకాయం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. ఒంట్లో పేరుకుపోయిన కొవ్వు ఆరోగ్యాన్ని పాడు చేస్తుంది. శారీరకంగా, మానసికంగా కూడా ఊబకాయం ప్రభావం చూపిస్తుంది. కరోనా తర్వాత చాలా మందిలో ఆరోగ్య స్పృహ పెరగ్గా, అదే సమయంలో చాలా మంది ఊబకాయం బారిన పడ్డారు. నిశ్చలమైన జీవనశైలికి అలవాటుపడి బరువు పెరిగిపోతున్నారు. అది కాస్త ఊబకాయానికి దారితీస్తోంది. ఒబెసిటీ చుట్టూ చాలా మందికి అనేక రకాల అపోహలు ఉంటాయి. కొందరు వాటినే నిజం అనుకుంటారు కూడా.

**1. తినకపోతే చాలు ఊబకాయం తగ్గిపోతుంది!**

శరీరానికి అవసరమైన దాని కంటేఎక్కువ కేలరీలు తీసుకోవడం ఊబకాయం రావడానికి ప్రధాన కారణం. అయితే ఊబకాయాన్ని తగ్గించుకోవడానికి తినకుండా ఉంటే చాలు అని చాలా మంది అనుకుంటారు. కానీ అలా చేయడం వల్ల ఆరోగ్యం పాడవుతుంది. శరీరానికి అందాల్సిన పోషకాలు అందక శరీర వ్యవస్థ గాడి తప్పుతుంది. అలాగే శరీర రోజువారీ కార్యకలా పాలకు ఎనర్జీ లేక నీరసించిపోతారు.

**ఊబకాయం తగ్గించు కోవాలంటే..**

తినడాన్ని కంట్రోల్ చేయడంతో పాటు వ్యాయామం చేయాలి. కంటి నిండా నిద్ర పోవాలి. మానసిక ఒత్తిడి తగ్గించుకునేందుకు ప్రాణాయామం వంటివి కూడా చేయాలని వైద్యులు సూచిస్తున్నారు.

**2. ఊబకాయం వల్ల డయాబెటిస్ వస్తుంది!**

ఊబకాయం లేదా స్థూలకాయం వల్ల డయాబెటిస్ రాదు. మధుమేహం రావడానికి ఊబకాయం కూడా ఒక కారణంగా ఉంటుంది కానీ కేవలం ఒబెసిటీ వల్ల మాత్రమే డయాబెటిస్ రాదు. ఊబకాయం ఉన్న ప్రతి ఒక్కరికీ డయాబెటిస్ ఉండదు. డయాబెటిస్ పేషెంట్లు అందరూ ఊబకాయులు కారు.

**3. ఊబకాయం ఉన్న వారు లేజీగా ఉంటారు!**

శారీరక కదలిక ఎక్కువగా లేని వారిలో ఊబకాయం వచ్చే అవకాశాలు ఉంటాయి. వారు రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల బరువు తగ్గిపోతారు. అయితే ఊబకాయులు అందరూ లేజీగా ఉంటారని, ఏ పనీ చేయరని, సోమరిపోతులుగా ఉంటారని అనుకోవడం తప్పు. చాలా మంది ఊబకాయంతో ఉన్నప్పటికీ చాలా యాక్టివ్‌గా ఉంటారు. కానీ వాళ్లు వ్యాయామం చేయరంతే..

**4. ఊబకాయం వారసత్వంగా వస్తుంది!**

గుండె జబ్బులు, క్యాన్సర్లు, డయాబెటిస్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు వారసత్వంగా రావొచ్చు. అంటే ఇంట్లోని కుటుంబ సభ్యులకు ఉంటే మిగతా వారికి, తరువాతి తరం వారికి వచ్చే అవకాశాలు ఉంటాయి. కొందరు ఎం తినకపోయినా చాలా లావుగా ఉంటారు. చిన్నప్పటి నుంచే వారు చాలా లావుగా ఉంటారు. అయితే ఊబకాయం వారసత్వంగా వస్తుంది అనడానికి చాలా పరిమితంగానే అధ్యయనాలు ఉన్నాయి.

**5. ఊబకాయంతో ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావు!**

ఊబకాయంతో ఆరోగ్య సమస్యలు వస్తాయి. మధుమేహం, అధిక రక్తపోటు, గుండె సంబందిత వ్యాధులు, ఆస్టియో ఆర్థరైటిస్, స్లీప్ అప్నియా వంటి వ్యాధులు వస్తాయి. ఊబకాయుల్లో చాలా మందికి గుండె సంబంధిత వ్యాధులు ఉంటాయి.

# పురుషులూ! బట్టతల గురించి ఇక చింతించకండి!



పురుషులకు వచ్చే అత్యంత సాధారణ జుట్టు సమస్యలలో బట్టతల ఒకటి. చాలా మంది పురుషులకు బట్టతల రాదనే భయం ఉంటుంది. బట్టతల భయం పురుషులకు నిద్రలేని రాత్రులను ఇస్తుంది.

చాలా మంది ప్రజలు బట్టతలకి వ్యతిరేకంగా నిస్సహాయ పోరాటం చేస్తున్నారు, మిగిలిన జుట్టు యొక్క చివరి తంతువులను కూడా ఎలాగైనా కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. అలాంటి వారికి శుభవార్తను ఈ కథనంలో చూడవచ్చు.

బట్టతలకి కారణాలు మగ నమూనా బట్టతల, లేదా ఆండ్రోజెనిక్ అలోపేసియా, ప్రతి సంవత్సరం వేలాది మంది పురుషులను ప్రభావితం చేసే అత్యంత సాధారణ సమస్యలలో ఒకటి. పురుషుల్లో బట్టతల ఎక్కువగా వస్తుంది. అంతేకాకుండా, 45 ఏళ్లు పైబడిన పురుషులలో 50% కంటే ఎక్కువ మంది బట్టతలతో బాధపడుతున్నారు. ఈ సమస్య యొక్క సాధారణ కారణాలలో ఒకటి జన్యుశాస్త్రం లేదా కుటుంబ చరిత్ర కావచ్చు. ఆయుర్వేదం ప్రకారం, పిట్ట దోషం ఎక్కువగా ఉన్నవారిలో ఇతరులకన్నా ఎక్కువగా బట్టతల వచ్చే అవకాశం ఉందని మీకు తెలుసా?

పర్యావరణ మార్పులు మరియు రసాయన ఉత్పత్తులను నిరంతరం ఉపయోగించడం వల్ల బట్టతల అనేది సాధారణ సంఘటనగా మారింది. బట్టతల సమస్యను అస్సలు నివారించలేకపోతే? సమాధానం ఖచ్చితంగా అది చేయగలదు. అంతేకాదు, బట్టతలను నివారించడంలో ఆయుర్వేద నివారణలు చాలా సహాయపడతాయని చెప్పబడింది.

**బట్టతలను నివారించే ఆయుర్వేద నివారణలు!**

**ఆయుర్వేద నూనె:** జుట్టు పెరుగుదలకు ఉత్తమమైన ఆయుర్వేద చికిత్సలలో ఒకటి వల్లరై బ్రింగరాజ్ ఔషధతైలం. ఈ నూనె జుట్టు పొడిబారడాన్ని నివారిస్తుంది, జుట్టు మూలాలకు పోషణనిస్తుంది మరియు జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. ఇది మీ ఒత్తిడిని తగ్గిస్తుంది మరియు యుక్తవయస్సు ప్రారంభాన్ని ఆలస్యం చేస్తుంది. ఈ నూనెలను ఉపయోగించి రెగ్యులర్ స్కాల్ప్ మసాజ్ చేయడం వల్ల మీ జుట్టు వేగంగా పెరగడమే కాకుండా మీ జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

**మీ ఆహారంలో మూలికలను జోడించండి** : కలబంద, కరివేపాకు, మందార, జామకాయ, మెంతులు, కొబ్బరి నూనె మరియు నెయ్యి మీ ఆహారంలో చేర్చుకోవాలి. ఈ ఆహారాలు జుట్టును బలోపేతం చేయడానికి ఉత్తమ మూలికలు. మీరు ఈ మూలికలను మీ రోజువారీ ఆహారంలో క్రమం తప్పకుండా చేర్చుకోవచ్చు లేదా హెయిర్ మాస్కులను తయారు చేయడానికి వాటిని ఉపయోగిం చవచ్చు. మీరు వాటిని ఎలా ఉపయోగించినప్పటికీ, అవి మీకు గొప్ప ఫలితాలను ఇస్తాయని చెప్పడంలో సందేహం లేదు.

**అశ్వగంధ** : మగవారి బట్టతలని నివారించడంలో సహాయపడే అత్యంత సాధారణ ఆయుర్వేద పదార్థాలలో అశ్వగంధ ఒకటి. జుట్టు రాలడం మరియు జుట్టు పెరుగుదలను మందగించే కార్టిసాల్ అనే హార్మోన్ అశ్వగంధ సహాయంతో సమర్థవంతంగా నియంత్రించబడుతుంది. అశ్వగంధను నీళ్లలో నానబెట్టి పేస్ట్‌లా చేసి, మీ జుట్టుకు అప్లై చేసి, 30 నిమిషాలు నానబెట్టి, ఆపై దువ్వండి.

**వల్లరై ఆకుకూరలు** : వల్లరై ఆకుకూరలు ఒకరి జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి మరియు మనస్సును కేంద్రీకరించడానికి ఉత్తమ మార్గాలలో ఒకటి. మగవారి బట్టతలని నివారించడంలో కూడా ఈ ఆకులు చాలా ప్రభావవంతంగా ఉంటాయి. వల్లర్ ఆకులను చూర్ణం చేసి, వాటిని నీటిలో కలపండి మరియు మీ జుట్టు అంతటా, ముఖ్యంగా తలపై పూయండి. ఇలా వారానికి మూడుసార్లు చేస్తే మగవారి బట్టతల నయమవుతుంది.

**మెంతికూర** : మెంతులు అత్యంత ప్రాచుర్యం పొందిన ఆయుర్వేద పదార్థాలలో ఒకటి. మగవారి బట్టతల నుండి బయటపడటానికి ఇది చాలా సహాయపడుతుంది. మెంతులు జుట్టు కుదుళ్లను పునరుజ్జీవింపజేసి బలపరుస్తాయి. మెంతులు కూడా చుండ్రుతో బాగా పోరాడుతాయి. ఇందుకోసం ముందుగా పెసరపప్పును బాణలిలో బంగారు రంగు వచ్చేవరకు వేయించి, బాగా చల్లారిన తర్వాత మెత్తగా రుబ్బి ఉంచుకోవాలి. ఇప్పుడు, కొంత పొడిని తీసుకుని, నీళ్లతో కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. జుట్టు మీద ఉపయోగించడం ద్వారా, మీరు ఉత్తమ పరిష్కారాన్ని పొందవచ్చు.

**కలబంద రసం** : ఆయుర్వేదంలో అలోవెరా జ్యూస్ శరీరంలోని పిట్టదోషాన్ని తగ్గించడానికి ఉపయోగిస్తారు. ఇది కాకుండా, కలబంద జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో కూడా గ్రేట్ గా సహాయపడుతుంది. కలబందలోని కొవ్వు ఆమ్లాలు, విటమిన్ ఎ, బి12, సి మరియు ఇ జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. దీన్ని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల లేదా తలకు అప్లై చేయడం వల్ల జుట్టు రాలడాన్ని అరికట్టవచ్చు మరియు బట్టతల సంభవం తగ్గుతుంది.

# వంటగది కోసం ఈ వాస్తు చిట్కాలను అనుసరించండి, డబ్బు మరియు ధాన్యాల కొరత ఉండదు



పరిశుభ్రత ఎక్కువగా ఉండే ఆ ఇంట్లో లక్ష్మి ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని చెబుతారు. శుభ్రమైన ఇంటి వాతావరణం కూడా సానుకూలంగా ఉంటుంది. ఇంటిలోని ప్రతి మూల ప్రత్యేకంగా ఉన్నప్పటికీ, వంటగదిలో లక్ష్మీ దేవితో పాటు అన్నపూర్ణ మాత కూడా నివసిస్తుంది.

మిగిలిన గదుల్లాగే మనం కూడా వంటగదిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. చిన్న చిన్న విషయాలను మార్చుకోవడం ద్వారా మన ఇంటి ఆనందాన్ని కాపాడుకోవచ్చు. మీ ఇంట్లో ధనం మరియు ధాన్యాల కొరత ఉండకూడదని మీరు కూడా కోరుకుంటే, ఖచ్చితంగా క్రింద ఇవ్వబడిన ఈ సాధారణ చర్యలను అనుసరించండి.

సరైన దిశలో జాగ్రత్త వహించండి మీ వంటగది సరైన దిశలో లేకుంటే, మిమ్మల్ని ఎల్లప్పుడూ వ్యాధులు చుట్టుముడతాయి. ఇది మీ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది, కాబట్టి వంటగది ఎల్లప్పుడూ సరైన దిశలో నిర్మించబడటం ముఖ్యం. మీరు మీ వంటగదిని సౌత్ ఈస్ట్ జోన్‌లో చేసుకోవాలి.

విండో ఈ దిశలో ఉండాలి వంటగదిలో తూర్పు దిశలో కిటికీ ఉంటే, అది చాలా పవిత్రమైనదిగా పరిగణించబడుతుంది. ఈ దిశ నుండి వంటగదిలోకి సానుకూల శక్తి ప్రవేశిస్తుంది. ఉదయాన్నే వంటగదిలో సూర్యకాంతి పడటం చాలా మంచిదని చెబుతారు.

ఇలా వంట చేయండి వంటగదిలో తప్పుడు దిశలో ఆహారాన్ని వండడం కూడా హానికరం అని నిరూపించవచ్చు. అటువంటి పరిస్థితిలో, వంట చేసేటప్పుడు, మీ స్థానం ఎల్లప్పుడూ తూర్పు వైపు ఉండాలి.

ఇక్కడ ఫ్రిజ్, మైక్రోవేవ్ మరియు మిక్సర్ ఉంచండి వంటగదిలో ఫ్రిజ్, మైక్రోవేవ్, మిక్సర్ గ్రైండర్ మొదలైన అనేక ఎలక్ట్రానిక్ వంటగది ఉపకరణాలు ఉన్నాయి. వాస్తు శాస్త్రం ప్రకారం, ఈ వస్తువులను ఉంచడానికి సరైన దిశ కూడా ఉంది. మీరు సౌత్ ఈస్ట్ జోన్‌లో మిక్సర్‌ను ఉంచవచ్చు. మరియు ఫ్రిజ్‌ను నార్త్ వెస్ట్ జోన్‌లో ఉంచవచ్చు. మీకు కావాలంటే, మీరు నార్త్ వెస్ట్ జోన్‌లో వంటగది వెలుపల ఫ్రిజ్‌ను ఉంచవచ్చు. ఇది మీకు అదృష్టాన్ని కలిగిస్తుంది.

ఇది పాత్రలకు సరైన స్థలం పాత్రలను ఉంచడానికి, ముఖ్యంగా పెద్ద పాత్రలను ఉంచడానికి ఎల్లప్పుడూ వెస్ట్ లేదా సౌత్ వెస్ట్ జోన్‌ను ఎంచుకోండి, ఇది సరైన దిశ.

పొరపాటున కూడా వంటగదిలో ఈ రంగు వేయవద్దు అవును, వంటగదిని పెయింటింగ్ చేసేటప్పుడు, మీరు రంగులను కూడా చాలా జాగ్రత్తగా ఎంచుకోవాలి. ఎరుపు వంటి చాలా ముదురు రంగులను పొందడం మానుకోండి. ఇది కాకుండా, మీరు నలుపు మరియు గోధుమ రంగు పెయింట్ చేయకుండా ఉండవలసి ఉంటుంది. నిమ్మకాయ పసుపు, పాస్టెల్ గ్రీన్ మొదలైన రంగులను ఎంచుకుంటే ఆహ్లాదకరమైన ఫలితం కూడా లభిస్తుంది.

టాయిలెట్ పైన ఎప్పుడూ వంటగదిని నిర్మించవద్దు మన దేశంలో ధాన్యాన్ని కూడా దేవుడిగా భావిస్తారు. దీన్ని ఎలా మెచ్చుకోవాలో తెలిసిన వారు, దేవుడు కూడా వారి పట్ల సంతోషిస్తాడు. అటువంటి పరిస్థితిలో, ఇంటి వంటగది ఆలయం కంటే తక్కువ కాదు, కాబట్టి పొరపాటున కూడా టాయిలెట్ పైన లేదా క్రింద వంటగది చేయవద్దు.

మీ ముందు కత్తి మరియు చెంచా ఉంచవద్దు వండేటప్పుడు కత్తులు, స్పూన్లు కావాలి కానీ వాటిని ఎప్పుడూ మనముందు ఉంచుకోవాలని కాదు. మీరు ఇలాంటి వాటిని లోపల ఉంచాలి.

విరిగిన వస్తువులను వెంటనే తొలగించండి మీ వంటగదిలో పాత పగిలిన పెట్టెలు, ఏదైనా విరిగిన పాత్రలు మొదలైన అనేక పనికిరాని వస్తువులు పేరుకుపోయినట్లయితే, మీరు వెంటనే మీ వంటగది నుండి అలాంటి వాటిని విసిరేయాలి. అలాంటివి ఇంట్లో ప్రతికూలతను తెస్తాయని నమ్ముతారు.

# బంగాళదుంపలతో కరకరలాడే ఫ్రెంచ్ ఫ్రైస్



**రుచులు:** మీరు తరచుగా ఫ్రెంచ్ ఫ్రైస్ కొని తింటున్నారా? దుకాణాల్లో ఏది కొనుక్కుని తిన్నా సరే మితంగా తినవచ్చు. మరి ఇంట్లో తయారు చేసుకుంటే ఎంత కావాలంటే అంత తినొచ్చు కదా? దుకాణాల్లో విక్రయించే ఫ్రెంచ్ ఫ్రైస్‌ను ఎలా తయారు చేయాలో తెలుసుకోవాలనే ఆసక్తి చాలా మందికి ఉంటుంది. మీరు వర్షం కురుస్తున్న సాయంత్రం వెచ్చగా తినాలని చూస్తున్నట్లయితే, ఫ్రెంచ్ ఫ్రైస్ అద్భుతమైన ఎంపిక.

**కావాల్సిన పదార్థాలు** : బంగాళదుంపలు - 2 (పెద్దవి), ఉప్పు - రుచి ప్రకారం, నూనె - వేయించడానికి కావలసిన పరిమాణం.

**తయారుచేయు విధానం** : ముందుగా బంగాళదుంప తొక్క తీసి పొడవుగా కట్ చేసుకోవాలి. బంగాళాదుంపను కత్తిరించేటప్పుడు చాలా మందంగా లేదా చాలా సన్నగా లేకుండా చూసుకోండి. తర్వాత కట్ చేసిన బంగాళదుంపలను ఒకసారి ఉప్పు నీళ్లలో కడిగి చల్లటి నీళ్లలో 10-15 నిమిషాలు నానబెట్టాలి. తర్వాత ఓవెన్‌లో ఫ్రైయింగ్ పాన్ పెట్టి, వేయించడానికి అవసరమైన నూనె పోసి వేడి చేయాలి.

నూనె తగినంత వేడి అయ్యాక మంట తగ్గించి ముందుగా బంగాళదుంప ముక్కలను వేసి కరకరలాడే వరకు వేయించాలి. వేయించిన బంగాళదుంప ముక్కలను టిష్యూ పేపర్ మీద వేసి చల్లారనివ్వాలి. తరవాత ఉప్పు చల్లి ఒక్కసారి వేయించుకుంటే రుచికరమైన ఫ్రెంచ్ ఫ్రైస్ రెడీ. ఇది టొమాటో సాస్‌తో అద్భుతమైన రుచిగా ఉంటుంది.

మీరు పర్ఫెక్ట్ ఫ్రెంచ్ ఫ్రైస్ చేయాలనుకుంటే, ముక్కలు చేసిన బంగాళాదుంపలను ఐస్ వాటర్‌లో వేసి 20-30 నిమిషాలు నానబెట్టండి. నల్లబడకుండా చక్కగా క్రిస్పీగా ఉండాలంటే నానబెట్టిన బంగాళదుంపలను 2-3 టిష్యూ పేపర్‌లో వేసి బాగా ఎండబెట్టి తర్వాత వేయించాలి.

# మధుమేహం, బీపీకి దూరంగా ఉండాలంటే ఈ ఫుడ్ ప్రతి రోజు తీసుకోండి



రోజు ప్రారంభంలో తృణధాన్యాలు తినండి. ఇందులో చక్కెర చాలా తక్కువగా ఉండేలా చూడాలి. ఎలాంటి సిరప్‌లు లేదా స్వీటెనర్‌లను కూడా ఉపయోగించవద్దు. ఈ గింజలన్నింటిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. దానితో స్కిమ్డ్ మిల్క్ లేదా బాదం పాలు తీసుకోండి.

రుచిగల ఓట్స్‌ను ఎప్పుడూ కొనకండి. మార్కెట్‌లో లభించే మసాలా వోట్స్ కూడా శరీరానికి చాలా చెడ్డవి. ఎల్లప్పుడూ రోల్డ్ వోట్స్ కొనండి. పెరుగు లేదా స్కిమ్డ్ మిల్క్‌తో కలపండి. లేదా బాదం పాలు, ఓట్స్, అరటిపండు మరియు డ్రై ఫ్రూట్స్ కలపవచ్చు.

గ్రీక్ పెరుగు ఇప్పుడు మార్కెట్‌లోని అనేక దుకాణాలలో అందుబాటులో ఉంది. ఈ పెరుగు ఆరోగ్యానికి చాలా మంచిది. మీరు పెరుగు, ఓట్స్, కొద్దిగా తేనెతో అల్పాహారం తయారు చేసి పండ్లను ప్రయత్నించవచ్చు.

గుడ్డులో ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఆహారంలో ఒక గుడ్డు పెట్టుకోండి. గుడ్డు ఆమ్లెట్ తయారు చేసేటప్పుడు ఉప్పు ఎక్కువగా వేయకండి. గుడ్లు కొట్టేటప్పుడు కొద్దిగా మిరియాలు మరియు ఒక చెంచా పాలు కలపండి. ఇది గుడ్లను చాలా ఆరోగ్యకరమైనదిగా చేస్తుంది. ఉడికించిన గుడ్లు ఉత్తమం.

తెల్ల రొట్టెకి బదులుగా బహుళ ధాన్యం బ్రెడ్ తినండి. బ్రెడ్‌లో కాస్త వెన్న, దోసకాయ-టమోటా ముక్కలు, మిరియాలు వేసి శాండ్‌విచ్‌గా చేసి తినండి. అలాగే, పుష్కలంగా నీరు, తాజా కూరగాయలు, పండ్లు తినాలి.

షుగర్-ప్రెజర్ రోగులు ప్రతిరోజూ ఉదయం ఈ 6 ఆహారాలను తింటే వారి శరీరం ఆరోగ్యంగా, మధుమేహం నియంత్రణలో ఉంటుంది.

# కరివేపాకుని ఇలా తింటే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది



కరివేపాకు. దీనిని తినడం వల్ల హెల్త్ బెనిఫిట్స్ నుంచి బ్యూటీ బెనిఫిట్స్ వరకూ ఎన్నో లాభాలున్నాయి. వీటిని తినడం వల్ల రక్తంలో హిమోగ్లోబిన్ పెరిగి ఐరన్ లోపం తగ్గుతుంది. ఇందులో ఎన్నో అద్భుత గుణాలు ఉన్నాయి. దీనిని ఆహారంలో తీసుకుంటే చాలా లాభాలున్నాయి. పచ్చి కరివేపాకుని నమిలితే చాలా లాభాలున్నాయి.

**ఎముకల బలానికి..**

కరివేపాకులో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇది దంతాలు, ఎలుకల ఆరోగ్యానికి మంచివి. వీటిని తినడం వల్ల కీళ్ళనొప్పులు, షుగర్ ఉన్నవారిలో ఎముకలని నొప్పిని తగ్గించి ఎముకల్ని బలంగా మారుస్తుంది.

**కిడ్నీలకు మందుగా..**

కరివేపాకులో ఫాస్ఫరస్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి, దీనిని తీసుకోవడం వల్ల డీటాక్సీఫైయర్‌లా పనిచేస్తుంది. ప్రతిరోజూ ఉదయాన్నే పరగడపున కరివేపాకుని తింటే మూత్రిపిండాల్లో పేరుకుపోయిన వ్యర్థాలు పూర్తిగా తొలిగి వాటి పనితీరు మెరుగవుతుంది.

**ఇమ్యూనిటీ..**

రోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఓ గ్రాము పచ్చి కరివేపాకు తింటే ఇమ్యూనిటీ పెరుగుతుందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. కరివేపాకులో ప్రోటీన్స్, విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. దీని వల్ల ఇమ్యూనిటీ బలంగా మారతుంది. ఇన్ఫెక్షన్స్ దూరమవుతాయి.

**కొలెస్ట్రాల్‌ని తగ్గించడం..**

కరివేపాకు తింటే LDL అనే చెడు కొలెస్ట్రరాల్ తగ్గుతుంది. దీంతో రక్తనాళాల్లో కొలెస్ట్రాల్ పేరుకుపోదు. చెడు కొలెస్ట్రాల్ తగ్గితే బీపి కూడా కంట్రోల్ అవుతుంది. దీంతో గుండె సంబంధ సమస్యలు తగ్గి హార్ట్ హెల్త్ బాగుంటుంది.

**మలబద్ధకానికి మందుగా..**

కరివేపాకులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియని మెరుగ్గా చేస్తుంది. దీంతో మలబద్ధకం సమస్య దూరమవుతుంది. కొందరికీ అజీర్ణం కారణంగా విరోచనాలు అవుతాయి. కరివేపాకుని పచ్చిగా తింటే ఈ సమస్య దూరమవుతుంది. అయితే, ఎక్కువగా తింటే మాత్రం డయేరియా వస్తుంది.

**జుట్టు బలానికి..**

జుట్టు రాలడానికి కారణం కుదుళ్ళు ఆరోగ్యంగా లేకపోవడమే.. ఇందుకు ప్రోటీన్ లోపం, ఐరన్ లోపం. ఈ రెండు లోపాల కారణంగా జుట్టు రాలుతుంది. అయితే, కరివేపాకు తింటే ఈ సమస్యలు దూరమవుతాయి. కరివేపాకులో విటమిన్ బి12, విటమిన్ ఇ జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి.

# పొట్ట కరిగించి, బరువు తగ్గడానికి క్యారెట్ జ్యూస్



ఈ బిజీ జీవితంలో, మనం ఎల్లప్పుడూ మన ఆరోగ్యాన్ని విస్మరిస్తాము. ఇలా చేయడం వల్ల అనేక రకాల సమస్యలు వస్తాయి. బరువు పెరగడం అనేది ఒక సాధారణ సమస్యగా మారింది. బరువు తగ్గడానికి, డైటీషియన్లు మరియు నిపుణులు వివిధ రకాల వ్యాయామాలు, ఆహార ప్రణాళికలు మరియు ఏమి చేయాలి మరియు ఏమి చేయకూడదు అనే పూర్తి జాబితాను అందిస్తారు. అయితే, టైట్ వర్క్ షెడ్యూల్‌లో ఇవన్నీ అనుసరించడం కొంచెం కష్టంగా మారుతుంది. చివరకు త్వరగా బరువు తగ్గాలంటే ఏం చేయాలో అర్థం కావడం లేదు.

కానీ మీరు బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నట్లయితే, క్యారెట్ రసం మీకు గొప్ప ఎంపిక. క్యారెట్ జ్యూస్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఈ రోజు మనం దాని యొక్క అనేక ప్రయోజనాల గురించి చెప్పబోతున్నాం. క్యారెట్ జ్యూస్ బరువు తగ్గడానికి దివ్యౌషధం మరియు ఈ రసాన్ని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల కంటి చూపు కూడా మెరుగుపడుతుంది. క్యారెట్‌లో ఉండే డైటరీ ఫైబర్‌కు ఆకలిని నియంత్రించే శక్తి ఉంది. దీని రసం తాగడం వల్ల జీర్ణశక్తి బలపడుతుంది. ఇది మనల్ని అనేక వ్యాధులకు దూరంగా ఉంచి ఆరోగ్యంగా ఉంచుతుంది.

**క్యారెట్ రసం పోషకాలు:** క్యారెట్ జ్యూస్‌లో తగినంత ఫైబర్ ఉంటుంది. విటమిన్ ఎ, కెరోటిన్, బీటా మరియు యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఇందులో ఉంటాయి. ఇది కాకుండా, క్యారెట్ రసం విటమిన్లు A, C, K, B8, ఇనుము యొక్క మంచి మూలంగా పరిగణించబడుతుంది. క్యారెట్ జ్యూస్‌ని రెగ్యులర్‌గా తాగడం వల్ల శరీరంలో రక్త ప్రసరణ మెరుగుపడుతుంది.

**క్యారెట్ రసం బరువును ఎలా తగ్గిస్తుంది**

**క్యారెట్ ఫైబర్ యొక్క మంచి మూలం**

క్యారెట్ జ్యూస్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది, ఇది చాలా కాలం పాటు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఎక్కువసేపు కడుపు నిండుగా అనిపించడం వల్ల అదనపు ఆహారం కోసం కోరిక తగ్గుతుంది. అలాగే, మీరు అతిగా తినడం నివారించండి. ఇది బరువును నియంత్రించడంలో సహాయపడుతుంది.

**క్యారెట్‌లో విటమిన్ ఎ లభిస్తుంది:** క్యారెట్ జ్యూస్‌లో విటమిన్ ఎ కూడా పుష్కలంగా ఉంటుంది, ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మీరు ఉదయాన్నే ఖాళీ కడుపుతో క్యారెట్ జ్యూస్ తీసుకుంటే, వ్యాయామం చేసేటప్పుడు శరీరానికి అదనపు శక్తి లభిస్తుంది.

**రోగనిరోధక శక్తిని పెంచుతుంది :** క్యారెట్ జ్యూస్‌లో ఉండే విటమిన్-సి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. క్యారెట్లు విటమిన్ సి యొక్క మంచి మూలంగా పరిగణించబడతాయి. బరువు తగ్గడానికి విటమిన్ సి చాలా ముఖ్యమైనదిగా పరిగణించబడుతుంది.

**బరువు తగ్గించడంతో పాటు చర్మానికి కూడా మేలు చేస్తుంది :** క్యారెట్ మన చర్మానికి కూడా చాలా ఉపయోగకరంగా పరిగణించబడుతుంది ఎందుకంటే ఇందులో ఉండే యాంటీఆక్సి డెంట్లు శరీరానికి అనేక ప్రయోజనాలను అందించడంలో చాలా ప్రభావవంతంగా పరిగణించబడతాయి. రోజూ క్యారెట్ జ్యూస్ తాగడం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది.

**క్యారెట్ యాంటీఆక్సిడెంట్ల మూలం :** క్యారెట్ రసం శరీరంలో యాంటీఆక్సిడెంట్ల ప్రభావాన్ని పెంచుతుంది మరియు లిపిడ్ పెరాక్సిడేషన్ (శరీరంలోని లిపిడ్లపై ఫ్రీ రాడికల్స్ ప్రభావం) తగ్గిస్తుంది. క్యారెట్ జ్యూస్ రెగ్యులర్ గా తాగడం వల్ల బరువు తగ్గుతారు.

**ఈ విధంగా బరువు తగ్గించే పానీయం సిద్ధం చేయండి :** రసం చేయడానికి, క్యారెట్లను చిన్న ముక్కలుగా కట్ చేసుకోండి. క్యారెట్‌ను మధ్య నుండి కోసి దాని పసుపు భాగాన్ని తీసివేసి, మిగిలిన క్యారెట్‌ను చిన్న ముక్కలుగా కట్ చేయాలి. ఇప్పుడు బీట్‌రూట్‌ను కడిగి, తొక్క తీసి, పొడవాటి మరియు సన్నని ముక్కలుగా కట్ చేసుకోండి. ఒక పెద్ద గాజు పాత్రలో 3 లీటర్ల నీరు తీసుకుని, అందులో క్యారెట్ ముక్కలు, బీట్‌రూట్, 1 టీస్పూన్ ఉప్పు, 1 టీస్పూన్ నల్ల ఉప్పు, 1 టీస్పూన్ ఎర్ర మిరపకాయ మరియు 2 టీస్పూన్ల మెత్తగా రుబ్బిన ఆవాలు వేసి బాగా కలపాలి.

ఇప్పుడు ఈ కూజాను సన్నని గుడ్డతో కప్పి, చక్కటి రంధ్రాలతో మూత పెట్టండి. 4 నుండి 5 రోజులు రోజుకు ఒకసారి ఒక చెంచాతో ప్రతిరోజూ ఈ పానీయాన్ని కదిలించండి. మీరు ఈ కూజాను 2 నుండి 3 రోజులు ఎండలో ఉంచవచ్చు, తద్వారా పానీయం బాగా కలిసిపోతుంది. మీ రుచికరమైన మరియు ఆరోగ్యకరమైన క్యారెట్ మరియు బీట్‌రూట్ (క్యారెట్ జ్యూస్ బెనిఫిట్స్) జ్యూస్ సిద్ధంగా ఉంది! తర్వాత దీన్నీ రోజూ తీసుకోవచ్చు. ఇలా తీసుకోవడానికి ఇష్టం లేని వారు ఫ్రెష్ జ్యూస్ కూడా తీసుకోవచ్చు.

**బరువు తగ్గడానికి క్యారెట్ జ్యూస్ ఎప్పుడు తీసుకోవాలి :** క్యారెట్ రసం శీతలీకరణ ప్రభావాన్ని కలిగి ఉంటుంది, కాబట్టి ఇది ఎల్లప్పుడూ ఉదయం అల్పాహారం లేదా భోజనం తర్వాత తినడానికి సిఫార్సు చేయబడింది. అల్పాహారంలో క్యారెట్ జ్యూస్ తీసుకోవడం బరువు తగ్గడానికి ఉత్తమమైనదిగా పరిగణించబడుతుంది. బరువు తగ్గడానికి లేదా ఎట్టి పరిస్థితుల్లోనూ రాత్రిపూట క్యారెట్ జ్యూస్ తీసుకోకండి.

# చాక్లెట్లు తింటే మొటిమలు వస్తాయా?



అందంగా కనిపించాలని ప్రతి ఒక్కరికీ ఉంటుంది. దీనికి పురుషలకు, స్త్రీలు అనే తేడా అవసరం లేదు. మంచి ముఖం, ఆరోగ్యవంతమైన చర్మం, అందంగా, ఆకట్టుకునేలా, ముఖం కళగా కనిపించాలని అందరూ కోరుకుంటారు. అందు కోసం రకరకాల క్రీములు, లోషన్లు, ఫేస్ మాస్కులు కూడా వాడుతుంటారు. మహిళలు మరింత ఎక్కు వగా వివిధ రకాల ఉత్పత్తులు వాడుతుంటారు.

కొందరు ఖరీదైన క్రీములు వాడితేనే అందంగా కనిపిస్తారని, నాసిరకమైన ఉత్పత్తులకు అందం రాదని అంటారు.. అలాగే ముఖం మురికిగా ఉండటం వల్లే మొటిమలు వస్తాయంటారు.. ఇలాంటి చాలా మంది నమ్ముతుంటారు. మరి అసలు నిజాలేనా లేదా అపోహలా అనేది ఇప్పుడు తెలుసుకుందాం.

1. ఖరీదైన క్రీములే వాడాలి, అప్పుడే స్కిన్ 'యంగ్'గా ఉంటుంది! ఖరీదైన క్రీములే వాడాలని చాలా మంది అనుకుంటారు. మరికొంది అయితే ఖరీదైన క్రిములు వాడితేనే ముఖం అందంగా కనిపస్తుందని, స్కిన్ యంగ్‌గా ఉంటుందని కూడా అంటారు. అయితే ఎంత ఖరీదైన క్రీములు వాడినప్పటికీ ముఖం చర్మం వయస్సు తగ్గించడం సాధ్యం కాదు. అది కేవలం స్కిన్ క్రీము పరిశ్రమల మార్కెటింగ్ జిమ్మిక్కు మాత్రమే అంటున్నారు వైద్యులు. సమతుల్యమైన ఆహారం, చర్మ రక్షణ పద్ధతుల ద్వారా కొంత వరకు అందాన్ని కాపాడుకోవచ్చు. కానీ స్కిన్ వయస్సును తగ్గించుకోలేం. అలాగే ఖరీదైన వాటినే వాడాలన్నది కూడా కరెక్టు కాదు. అయితే ఉత్పత్తులు తీసుకునే ముందు అందులో ఏయే మోతాదులో రసాయనాలు వాడారో చూసుకోవడం కీలకం.

2. నీరు తాగితే చర్మాన్ని హైడ్రేట్ గా ఉంచుకోవచ్చు! ఇది కూడా పూర్తిగా నిజం కాదని అంటున్నారు వైద్య నిపుణులు. చర్మం శరీరంలోని అతిపెద్ద అవయవం. శరీరం అంతటిని కాపాడే కవచం. దుమ్ము ధూళి నుంచి, సూర్యరశ్మి నుంచి చర్మమే రక్షణ కల్పిస్తుంది. అయితే హీట్ స్ట్రోక్, తీవ్ర డీహైడ్రేషన్ వంటి విపరీతమైన సందర్భాల్లో తప్ప తాగు నీరు చర్మాన్ని నేరుగా ప్రభావితం చేస్తుంది అనడానికి ఎలాంటి ఆధారాలు లేవని వైద్యులు చెబుతున్నారు.

**3. యాంటీ బ్యాక్టీరియల్ సోప్ చర్మానికి ఉత్తమం!**

ఇది కేవలం అపోహ మాత్రమే. చర్మం యొక్క సహజ మైక్రోబయోమ్ ఆరోగ్యకరమైన చర్మాన్ని నిర్వహించడానికి చాలా ముఖ్యమైనది. యాంటీ బ్యాక్టీరియల్ సబ్బులను ఉపయోగించడం వల్ల ఆ సహజ సమతుల్యత దెబ్బతింటుంది అని చర్మ సంబంధిత నిపుణులు చెబుతున్నారు. అవి న్యూట్రల్ సబ్బుల కంటే చర్మంపై కఠినంగా ఉంటాయని అంటున్నారు. బ్యాక్టీరియాలో మంచివి, చెడువి ఉంటాయి. మంచి బ్యాక్టీరియాను కూడా తొలగించడం వల్ల నష్టమే తప్ప లాభం ఏమీ ఉండదని చెబుతున్నారు.

4. చాక్లెట్లు తింటే మొటిమలు వస్తాయని నమ్మడం అపోహ. చాక్లెట్లు తినడం వల్ల మొటిమలు వస్తాయన్నది ఎక్కడా నిరూపితం కాలేదని వైద్యులు చెబుతున్నారు.

5. సూర్యరశ్మి చర్మానికి హానికరం! సూర్యరశ్మి వల్లే విటమిన్ డి అందుతుంది. ఇది ఎముక ఆరోగ్యానికి ముఖ్యం, రోగనిరోధక వ్యవస్థలో కూడా కీలక పాత్ర పోషిస్తుంది. అయితే సూర్యుని యూవీ కిరణాల వల్ల చర్మానికి హాని జరుగుతుంది అనేది మాత్రం నిజం. అందుకే సూర్యోదయం సమయంలో లేదా సూర్యాస్తమయం సమయంలో లేలేత కిరణాలు మంచివని వైద్యులు చెబుతున్నారు.

# నిద్ర లేవగానే నీళ్లు తాగే వారికి షాకింగ్ న్యూస్..



మనల్ని మనం ఆరోగ్యపరంగా జాగ్రత్తగా ఉంచుకోవాలని చాలా మంది కోరుకుంటూ ఉంటారు. అయితే అధికంగా నీటిని తాగితే జీర్ణ క్రియతో పాటు వివిధ సమస్యలు దూరం అవుతాయని చాలా మంది చెబుతూ ఉంటారు. ముఖ్యంగా ఉదయాన్నే లేచి నీరు తాగడం సుఖ విరోచనం అవ్వడంతో పాటు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని చాలా మంది నిపుణులు చెబుతూ ఉంటారు. వారి సూచనలకు అనుగుణంగా చాలామంది ఉదయాన్నే లేవగానే నీరు తాగడం అలవాటు చేసుకున్నారు. అయితే తాజాగా ఆరోగ్య నిపుణులు ఓ షాకింగ్ విషయం వెల్లడిం చారు. ఉదయాన్నే లేచిన వెంటనే నీరు తాగితే అనేక ఆరోగ్య సమస్యలకు కారణం అవుతుందని వెల్లడించారు. ముఖ్యంగా శరీర జీవక్రియకు చాలా నష్టం చేస్తుందని పేర్కొంటున్నారు. అయుర్వేద వైద్యులు ఉదయాన్నే నీటిని తాగే బదులుగా ఉష్ణపన్ అనే విధానాన్ని పాటించాలని సూచిస్తున్నారు.

చాలా మంది ఉదయాన్నే లేవగానే ఎక్కువగా నీరు తాగేస్తూ ఉంటారు. అయితే ఇలా చేస్తే జీవక్రియకు చాలా కీడు చేసినట్టేనని నిపుణులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఇలా చేయడం వల్ల కాలేయ పనితీరు బాగా దెబ్బతింటుంది. అంతేకాదు మూత్రపిండాలతో పాటు మెదడు కణాలపై ఒత్తిడి కలిగిస్తుంది. ముఖ్యంగా మెదడు కాండంపై తీవ్ర ప్రభావం చూపి కేంద్ర నాడీ వ్యవస్థకు చేటు చేస్తుందని హెచ్చరిస్తున్నారు. కాబట్టి ఉదయాన్నే లేవగానే ఓ చిన్న గ్లాసు గోరువెచ్చని నీరు తాగాలని సూచిస్తున్నారు. నీటిని ఎక్కువ తాగడం వల్ల మంచిదే అయినా ఉదయాన్నే తాగకూడదని అయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అయితే ఒక్కోసారి దాహం వల్ల మెలకువ వస్తుందని, ఆ సమయంలో నీరు తాగితే పర్లేదని సూచిస్తున్నారు. అలాగే నీటిని ఎలా తాగాలో కూడా చెబుతున్నారు. వారు సూచించే మార్గాలను తెలుసుకుందాం.

**నీటిని ఇలా తాగితే మేలు :** చాలా మంది నిలబడి నీరు తాగుతూ ఉంటారు. ఇలా చేయడం వల్ల మూత్రపిండాలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అలాగే ఆర్థరైటిస్ సమస్య కూడా వేధించే అవకాశం ఉంది. సాధారణంగా నిలబడి నీరు తాగడం వల్ల నరాలు ఉద్రిక్తతకు లోనవుతాయి. కాబట్టి కూర్చొని నీరు తాగడం శ్రేయస్కరమని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే ముఖ్యంగా మద్యపానం సమయంలో కూడా కచ్చితంగా కూర్చొనే తాగాలని పేర్కొంటున్నారు. అలాగే కూలింగ్ వాటర్‌ను వీలైనంత తక్కువ తీసుకోవాలి. రూమ్ టెంపరేచర్ నీటిని తీసుకోవడం మంచిది. ముఖ్యంగా ఉదయం సమయంలో తప్పనిసరిగా నీళ్లు తాగాల్సి వస్తే కూలింగ్ వాటర్‌ను దూరం పెడితే మంచిది.

# రక్తహీనతతో ఇబ్బంది పడుతున్నారా.. చింత ఎలా కరివేపాకు ఉందిగా అండగా..



భారతీయ వంటకాల్లో సుగంధ ద్రవ్యాలు ముఖ్యపాత్ర వహిస్తాయి. ఇవి ఆహారానికి రుచి, వాసనను అందిస్తాయి. అంతేకాకుండా అనేక ఆరోగ్య లక్షణాలు కలిగి ఉంటాయి. కరివేపాకును అనేక రకాల వంటలలో ఉపయోగిస్తారు. దీనిని వంటల్లో వేయడం వల్ల మంచి సువాసన, రుచి పెరుగుతుంది. ఇది వంటలకు కొత్తరూపు తీసుకువస్తుంది.

కరివేపాకు నూనె.. ఒరేగానో ఆయిల్, బాసిల్ ఆయిల్ వంటి ఇతర హెర్బ్ ఆయిల్‌ల వలె కరివేపాకు ఆయిల్ కూడా ప్రసిద్ధి చెందింది. ఇది మీ వంటకాలకు తాజా వాసన, రుచిని అందిస్తుంది. అదనంగా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. విరేచనాలు, మలబద్ధకం, వంటి కడుపు సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు.

కరివేపాకులో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తహీనతను దూరం చేస్తుంది. ఈ నూనెను ఉపయోగించడం వల్ల జుట్టు వేగంగా పెరుగుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. తాజా కరివేపాకు ఆకులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మధుమేహం అదుపుల ఉంటుంది. బరువు తగ్గడంలో కూడా తోడ్పడుతుంది.

కరివేపాకు నూనెను ఎలా ఉపయోగించాలి.. ఆహారంలో రుచి, వాసన కోసం వంట నూనెలో మూలికలను కలుపుతారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. కరివేపాకు నూనెను ఉపయోగించడం వల్ల మీ రెగ్యులర్ భోజనం మరింత రుచికరంగా, ఆరోగ్యంగా ఉంటుంది.

ఇంట్లో కరివేపాకు నూనె ఎలా తయారు చేయాలి? కరివేపాకు నూనె ప్రాథమికంగా ఏదైనా నూనెతో తాజా కరివేపాకు ఆకులను కలిపి తయారు చేయవచ్చు. సంప్రదాయకంగా మీరు వర్జిన్ కొబ్బరి నూనె, తాజా కరివేపాకు ఆకులను కలపడం ద్వారా ఈ నూనెను తయారు చేయవచ్చు.

మీరు ఈ నూనెను ఫిల్టర్ చేయవచ్చు లేదా మిశ్రమ నూనెను ఉపయోగించవచ్చు. మీరు దానిని ఒక గ్లాస్ కంటైనర్‌లో ఉంచి ఎప్పుడైనా ఉపయోగించవచ్చు.

# కళ్లు ఎర్రగా మారి ఉబ్బిపోయాయా?



వర్షాకాలంలో గాలిలో తేమ పెరుగుతుంది. ఈ సీజన్‌లో ఇన్‌ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అయితే, ఇన్ఫెక్షన్ జలుబు, జ్వరం, విరేచనాలకు మాత్రమే పరిమితం కాదు. ఈ వర్షాకాలంలో వచ్చే సమస్యల్లో కండ్లకలక కూడా ఒకటి. ఈ వ్యాధిని జైబంగ్లా అని కూడా అంటారు. ఈ కాలం రాగానే చాలా మంది ఈ వ్యాధి బారిన పడుతుంటారు. వైద్యుల ప్రకారం.. వర్షాకాలంలో చాలా వైరల్, జెర్మ్స్ గాలిలో తిరుగుతాయి. కండ్లకలక, ఇతర వ్యాధుల ప్రమాదం పెరుగు తుంది. కండ్లకలక కూడా బ్యాక్టీరియా లేదా వైరల్ ఇన్ఫెక్షన్. ఈ సమస్య కళ్ళలో సంభవిస్తుంది.

కండ్లకలక ప్రభావితమైనప్పుడు కళ్లు ఎర్రబడడం, మంటగా మారడం, కళ్లలో నీరు రావడం, కళ్లలో నొప్పి వంటి అనేక లక్షణాలు కనిపిస్తాయి. చాలా సందర్భాలలో కండ్లకలక వలన కళ్ళు ఎర్రగా, వాపుగా మారుతాయి. నొప్పి, నీళ్ళు కళ్లలో ఉంటాయి. ఈ వ్యాధిని గుర్తించి సకాలంలో చికిత్స చేయించుకోకపోతే తర్వాత కంటి కార్నియా కూడా దెబ్బతింటుంది.

చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు ఎవరికైనా కండ్లకలక రావచ్చు. ఈ వ్యాధి ప్రధానంగా అంటువ్యాధి. ఈ సమస్యతో బాధపడుతున్నట్లయితే మీరు కొన్ని ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలి.

కళ్లను తరచుగా తాకవద్దు. దీనివల్ల ఇన్ఫె క్షన్ వచ్చే అవకాశాలు పెరుగుతాయి. కళ్లకు మందు వేసేటప్పుడు మాత్రమే కళ్లను తాకండి. అలాగే, మీ కళ్ళను తాకడానికి ముందు మీ చేతు లను సబ్బుతో బాగా కడగాలి. పరిశుభ్రత పాటిం చడం ద్వారా సమస్య సులభంగా నయం చేయవచ్చు.

ప్రతిచోటా ఈ శుభ్రత పాటించాలి. అంటే పేషెంట్ ఉపయోగించే టవల్స్, టవల్స్, బెడ్ షీట్లు, దిండు కవర్లు, బట్టలు, గ్లాసెస్ మొదలైనవన్నీ శుభ్రంగా ఉంచాలి. అలాగే వాటిని తాకవద్దు. వీటి నుంచి కూడా వ్యాధికారక క్రిములు వ్యాప్తి చెందుతాయి.

కాలుష్యానికి దూరంగా ఉండండి. ఈ సమయంలో కళ్ల సంరక్షణ చాలా ముఖ్యం. దుమ్ము ధూళికి దూరంగా ఉండటం మంచిది. మీరు ఈ అద్దాలను ఉపయోగించవచ్చు.

జైబంగ్లా ప్రారంభ లక్షణాల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. కళ్లు ఎర్రబడడం, నొప్పి, వాపు, నీరు కారడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించండి. డాక్టర్ సలహాతో కంటి చుక్కలు లేదా ఔషధాన్ని ఉపయోగించండి.

# ఈ మూడు మసాలా దినుసులు వాడితే చాలు, వర్షాకాలం వ్యాధులు దూరం



వర్షాకాలం క్రమంగా తీవ్రత చూపిస్తోంది. భారీ వర్షాలు కొన్ని ప్రాంతాల్ని అతలాకుతలం చేస్తున్నాయి. వర్షాకాలంలో చాలా రకాల వ్యాధులు చుట్టుముట్టేస్తుంటాయి. సీజన్ మారడంతో సహజంగానే ఇమ్యూనిటీ బలహీన మౌతుంది. ఈ క్రమంలో వర్షాకాలం వ్యాధు ల్నించి సంరక్షించుకునేందుకు ఏం చేయాలి, ఎలాంటి పదార్ధాలు తీసుకోవాలో తెలుసుకుందాం..

వర్షాకాలంలో సహజంగానే వివిధ రకాల వ్యాధుల భయం ఉంటుంది. సీజన్ మారడంతో ఇన్‌ఫెక్షన్లు సోకుతుంటాయి. చాలా వ్యాధుల సమస్య ఉత్పన్నమౌతుంటుంది. జలుబు, దగ్గు, జ్వరం వంటి సమస్యలు తీవ్రమౌతుంటాయి. ఈ సమస్యల్నించి రక్షించుకోవాలంటే ముందుగా ఇమ్యూనిటీ పటిష్టపర్చుకోవాలి. ఇమ్యూనిటీ బలంగా ఉంటే ఏ విధమైన అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కావు. శరీరంలో నిరోధక శక్తి పెరగాలంటే..కొన్ని మసాలా పదార్ధాలను డైట్‌లో తప్పకుండా చేర్చుకోవాలి. ఇమ్యూనిటీని పెంచేందుకు ఏం చేయాలి, ఎలాంటి ఆహారం తీసుకోవాలో తెలుసుకుందాం..

ఇమ్యూనిటీని పెంచేందుకు యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటుంది. ఇమ్యూనిటీ పటిష్టం చేసేందుకు నల్లమిరియాలు అద్భుతంగా ఉపయోగపడతాయని వివిధ ఆయుర్వేద శాస్త్రాల్లో ఉంది. నల్లమిరియాలు రోజూ క్రమం తప్పకుండా తీసుకునే అలవాటుంటే మెటబోలిజం వృద్ధి చెందుతుంది. దగ్గు లేదా గొంతులో గరగర సమస్య ఉంటే నల్లమిరియాలు బాగా ఉపయోగపడతాయి. అటు ఇమ్యూనిటీ కూడా బలపడుతుంది. రోజూ రాత్రి వేళ నిద్రించేముందు నల్ల మిరియాల పౌడర్ కలిపిన పాలు తాగడం మంచి అలవాటుగా చెప్పవచ్చు.

ఇమ్యూనిటీని పెంచేందుకు కావల్సిన మరో పదార్ధం లవంగం. ఇది ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ సెప్టిక్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలుంటాయి. ఇవి ఇమ్యూనిటీని పటిష్టం చేస్తాయి. వర్షకాలంలో రోజూ లవంగం వివిధ పదార్ధాలతో కలిపి తీసుకోవడం అలవాటు చేసుకుంటే గొంతులో గరగర వంటి సమస్య ఉండదు. ఇమ్యూనిటీ కూడా పటిష్టమౌతుంది.

మనిషి శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచే మరో పదార్ధం పసుపు. పసుపు ప్రతి ఇంట్లో తప్పకుండా ఉండేదే. పసుపులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు అధికంగా ఉంటాయి. శరీరాన్ని వివిధ రకాల వ్యాధుల్నించి రక్షిస్తాయి.

## శ్రీ క్షేత్రంలో సంతాన లక్ష్మి అమ్మవారికి పంచామృత అభిషేకాలు



విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సంతాన లక్ష్మి అమ్మవారికి పంచామృతాభిషేకాలు గావించారు .శుక్రవారం ఉదయం దేవాలయం అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు, చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు సంయుక్తంగా వేదమంత్రాల నడుమ ధైర్యలక్ష్మి అమ్మవారికి పంచామృతభిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజలు చేశారు .ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ, ఉమాదేవి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

## మాకవరపాలెం పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ఎం.దీపిక



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా ఎస్పి ఎం.దీపిక బాధ్యతలు చేపట్టిన తరువాత నర్సీపట్నం సబ్ డివిజన్ పరిధిలోని మాకవరపాలెం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి, పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. స్టేషన్ రికార్డ్స్ ను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే నేరాలు గురించి అడిగి తెలుసుకున్నారు.స్టేషన్ పరిధిలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి. తరుచు రిపోర్ట్ అవుతున్న నేరాలు గురించి ఆరా తీశారు. నేర చరిత్ర , చెడునడత కలిగిన వ్యక్తుల వివరాలు తెలుసుకుని వారికి కౌన్సిలింగ్ చేయాలన్నారు. గంజాయి అక్రమ రవాణా అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు.ఆ గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసు కోవాల న్నారు.స్టేషన్లో రిసెప్షన్ పుస్తకం తప్పకుండా మెయింటైన్ చేయాలని సూచించారు. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ చేస్తూ నేర నియంత్రణ కు తగు చర్యలు తీసుకోవాలని అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పి ఎస్. అప్పలరాజు, మాకవరపాలెం ఎస్సై రామకృష్ణారావు, నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హరి లకు జిల్లా ఎస్పీ దీపిక వివరించారు.

# అధికారుల సహకారంతోనే సహజ వనరులు దోపిడీ




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అధికారుల సహకారంతోనే సహజ వనరులు దోపిడీ జరుగుతుందని ఇందుకు అధికారులే బాధ్యత వహించాలనీ, ఉదాసీనత వహిస్తే అధికారులపై కేసులు వేస్తామని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ అన్నారు. గురువారం విశాఖ పౌర గ్రంథాలయంలో మీడియాతో మాట్లాడారు.

జాతీయ గనుల మంత్రిత్వశాఖ దేశంలో ప్రముఖ జ్యాయలాజికల్ హెరిటేజ్ సైట్స్ లిస్టు చేస్తూ 32 సైట్స్ ను గుర్తిస్తూ తయారు చేసారు. వాటిని రాష్ట్ర ప్రభుత్వాలు సంరక్షించి నిర్వాహణ చేయాలని 9, మార్చి 2016న ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఆంధ్రప్రదేశ్లో 4 సైట్స్ ను గుర్తించడం జరిగినదన్నారు. అందులో ముఖ్యమైనది విశాఖపట్నం ఎర్ర మట్టి దిబ్బలనీ. వీటిని రక్షించి, వాటి బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలే తీసుకోవాలని మినిష్టరీ ఆఫ్ మైనింగ్స్ తెలియజేసిందన్నారు. అటువంటి ఎర్రమట్టి దిబ్బలును ధ్వంసం చేస్తూ దోచుకుంటుంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదన్నారు, పర్యావరణ రక్షణ విషయంలో పార్టీలకు అతీతంగా సంఘటితముగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. హర్యానా, బీహార్ రాష్ట్రాలలో ఆధునిక విదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భూమి అడుగుభాగంలో ఉన్న విలువైన క్షేత్రాలను గుర్తించి వెలుగులోకి తేవాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. హెరిటేజ్ సైట్ గా డిక్లర్ చేసిన అద్భుతమైన ఎర్రమట్టి దిబ్బల సంరక్షణ విషయంలో మన రాష్ట్రం చోద్యం చూస్తున్నదన్నారు. ఈ వారసత్వ సంపద వినాశనానికి ప్రభుత్వ అధికారులే బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. ఈ విషయమై మాజీ ఐ.ఎ.ఎస్. అధికారి శర్మ , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , పర్యాటక శాఖామంత్రి కందుల దేర్గేష్ పర్యావరణ టూరిజం కు సంబంధించి మీరు సహాయం చేయవలసినదిగా కోరారు. అధికారుల సహాయం ఉంటేనే ప్రధానమంత్రి అయినా, ముఖ్యమంత్రి అయినా ఏ మంచి కార్యక్రమమైన చేయగలుగుతారన్నారు. కాబట్టి అధికారులు ఈ దోపిడీని, ఈ విలువైన వారసత్వ సంపదను కాపాడవలసిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. 1978 సం॥లో అప్పటి ప్రభుత్వం తొట్లకొండ పరిసర ప్రాంతాల్లో 3000 ఎకరాల భూమిని రక్షిత ప్రాంతంగా గుర్తించి ఒక జి.వో. ఇచ్చిందన్నారు. గత వై.సి.పి. ప్రభుత్వం దానిని తుంగలో తొక్కుతూ 3000 ఎకరములను 120 ఎకరములకు కుదించి కొత్త జి.వో.ని. 2021లో విడుదల చేసారన్నారు. కాబట్టి అలాంటి జి.వో.ని రద్దు చేయాలని అభ్యర్థిస్తున్నట్లు తెలిపారు.

శ్రీకాకుళం నుండి అమరావతి వరకు మొత్తం ప్రాంతం ఒకప్పుడు బౌద్ధ క్షేత్రంగా విరసిల్లిందన్నారు. దీనిపై సమగ్ర అధ్యయనం చేసి ఆ క్షేత్రాలను గుర్తించి వెలుగులోకి తెస్తే అది ఒక పెద్ద బౌద్ధ పర్యాటక క్షేత్రంగా మారుతుందనీ ,ఈ ఎక్కువ టూరిజం వలన రాష్ట్రానికి విలువైన ఆదాయం సమకూరుతుందన్నారు. 2002లో జీవ వైవిధ్య చట్టం తీసుకొచ్చారన్నారు. ఈ చట్టం 2004 నుంచి అమలులో ఉందినీ. దాని ప్రకారం జీవ వైవిధ్యాన్ని నాశనం చేసే అధికారం ఏ ప్రభుత్వానికి లేదన్నారు. గత ప్రభుత్వం ఈ ఎర్రమట్టి దిబ్బలను ధ్వంసం చేసిందన్నారు. ఈ ధ్వంసం చేసిన ఎర్రమట్టి దిబ్బలలో వున్న ఆక్రమణలను తొలగించాలన్నారు. ఈ ఎర్రమట్టి దిబ్బలను కేంద్రం జాతీయ వారసత్వ సంపదగా ప్రకటించడానికి ముందు కొంతభాగం జాతీయ రక్షణకు సంబంధించి నేవీకి కేటాయించడం జరిగిందన్నారు. ఆ ప్రదేశంలో గతంలో నిర్మించిన భవనాలు కాకుండా, కొత్తగా ఎటువంటి కట్టడాలు చేయకుండా కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించడం జరుగుతుందన్నారు. ఈ రోజు నుండి అక్కడ ఒక అంగుళం కూడా ఎలాంటి కట్టడాలు కట్టడానికి వీలులేదని అన్నారు. తక్షణమే జియో హెరిటేజ్ ప్రాంతంగా ప్రకటించి, దాని చుట్టూ 30 మీటర్లు లేదా 50 మీటర్లు / 100 మీటర్లు బఫర్ జోన్ ఏర్పాటు చేసి, పరిరక్షిస్తేనే గాని భవిష్యత్ పదిలంగా ఉండదని హెచ్చరించారు.

ప్రభుత్వం ఈ ఎర్రమట్టి దిబ్బలను ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చినా చెల్లుబాటు కాదన్నారు. ఎందుకంటే అది జాతీయ వారసత్వ సంపదగా ప్రకటించబడిందనీ కాబట్టి ఎర్రమట్టి దిబ్బలను సర్వేచేసి బఫర్ జోన్స్తో సహా ఐడింటిపై చేయాలి అని అన్నారు. తొట్లకొండలో 3000 ఎకరాలను జియోలాజికల్ సర్వే చేయించి, దాని తాలూకా ప్రాముఖ్యతను గుర్తించి ప్రపంచానికి తెలియజేసే బాధ్యత తీసుకోవాలన్నారు. 1700 సం॥ల క్రింత బౌద్దులు నిర్మించుకున్న బౌద్ధారామాలు 1977లో నేవీ వారు వారి సైట్ కోసం సర్వే చేసున్నప్పుడు తొట్లకొండపై వున్న బౌద్ధారామాలు మనకి తెలియదు అని . అందువలన మన వారసత్వ సంపద ఎక్కడెక్కడ ఉందో దానిని జియోలాజికల్ సర్వే చేసి గుర్తించి, పదిలపరచుకునే ఆవశ్యకత ఉందన్నారు. ప్రపంచంలో ఎక్కువ మంది పర్యాటకులు అమెరికా లాంటి దేశాలు పర్యటించకుండా, మన రాజస్థాన్, తమిళనాడుకు రావడానికి మొగ్గు చూపుతారన్నారు. ఎందుకంటే వేల సంవత్సరాలు చరిత్ర ఉన్నది కాబట్టి అక్కడ పర్యటిస్తున్నారు. అలాంటి చరిత్ర కలిగిన ఎర్రమట్టి దిబ్బలను కాపాడవలసిన బాధ్యత మనపైన, ప్రభుత్వంపైన, క్రింద అధికారులపైన ఎంత్తైనా ఉందన్నారు.

జనసేన పార్టీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ మాట్లాడుతూ ఎర్రమట్టి దిబ్బలు పాపం జగన్ మోహన్ రెడ్డిదని. వైకాపా ప్రభుత్వ హయంలో 1100 ఎకరాలు కాస్త 120 ఎకరాలుకు కుదించారన్నారు. జి.వి.ఎం.సి.కి రెండు సార్లు ఫైల్ పెడితే, 118/ఏ సర్వే నెంబరు మీద 2022 జి.వి.ఎం.సి. స్థానిక భీమిలి ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ అప్పీలు చేస్తే షార్ట్ ఫైలుగా రాశారన్నారు. రక్షణశాఖ సమీపంలో ఉండడం వలన యన్.ఓ.సి. కావాలని జి.వి.ఎం.సి. అడిగిందినీ, జి.వి.ఎం.సి. అధికారులు వెనక్కు పంపిన పనులు ఆపలేదన్నారు. గత 6 నెలలుగా పనులు జరుగుతున్నాయనీ. అప్పటి కలెక్టరు, అధికారులు అడ్డుకోలేదన్నారు. ఎర్రమట్టి దిబ్బలు దగ్గరే కె.కె. రాజు వెంచర్ వేసారనీ. చంద్రబాబునాయుడు ప్రభుత్వం 12-07-2016లో జి.ఎ. హెరిటేజ్లో ఎర్రమట్టి దిబ్బలను గుర్తించిందన్నారు. చంద్రబాబునాయుడు హయాంలో పరిరక్షణ చేసారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ ఎర్రమట్టి దిబ్బలపై స్పందించారన్నారు. ప్రభుత్వ అధికారులను పంపి పనులను నిలుపుదల చేసారన్నారు. మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ విస్సన్నపేట, వైకాప కార్యాలయం దగ్గర స్వీయచిత్రాలు దిగితే మంచిదనీ, రైతులు కూడా ధర్నా చేసారన్నారు. అయినా అప్పటి వైకాప ప్రభుత్వం చర్యలు తీసుకోలేదన్నారు. ఎర్ర మత్తిదిబ్బలు రక్షణే మా భాధ్యత అన్నారు. వీటిని రక్షించడమే జానసేన లాక్ష్యమన్నారు.

## ఆగమ పరీక్షల్లో పాల్గొనే విద్యార్థుల వయస్సు16 సం॥ నిండివుండాలి

విజయవాడ, (పీఐబీ): ఆగమ పరీక్షలు -2024కు సంబంధించిన వివరాలను ఆగమ పరీక్షల కంట్రోలర్, దేవదాయ శాఖ అడిషనల్ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ ఒక ప్రకటనలో వెల్లడించారు. వైదిక, స్మార్త, పాంచరాత్ర, వైఖానస, తంత్రసార, వీరశైవ, చాత్తాద శ్రీ వైష్ణవ మరియు గ్రామ దేవత ఆగమములో ప్రవేశ, వర, ప్రవరస్థాయిలకు దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించబడుతున్నాయని పేర్కొన్నారు. ప్రకటన తేదీ నాటికి అభ్యర్థుల వయస్సు 16 సంవత్సరాలు నిండి ఉండాలని తెలిపారు. అదే విధంగా కనీసం 5వ తరగతి ఉత్తీర్ణత లేదా తత్సమానమైన విద్యా పరిజ్ఞానం కలిగి ఉన్నట్లు సంబంధిత సంస్థ నుండి లేదా గురువు వద్ద నుండి ధృవీకరణ పత్రం జతపరచాల్సి ఉంటుందన్నారు. పరీక్ష రుసుము రూ.100 చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

40 సంవత్సరాల వయస్సు నిండిన అభ్యర్థులను మాత్రమే వ్రాత పరీక్షకు మినహాయిస్తామన్నారు. వారు గెజిటెట్ అధికారిచే ధృవీకరించబడిన పుట్టిన తేదీ సర్టిఫికెట్ ను జతపర్చాల్సి ఉంటుందన్నారు. 40 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉంటే తప్పనిసరిగా ఓరల్ మరియు వ్రాత (ప్రాక్టికల్) పరీక్ష రాయాల్సి ఉంటుందని ప్రకటనలో స్పష్టం చేశారు. వర మరియు ప్రవర రాసే అభ్యర్థులు గెజిటెడ్ అధికారిచే ధృవీకరించబడిన ప్రవేశ మరియు వర పరీక్షల యోగ్యతా పత్రాలను దరఖాస్తుతో పాటు జతచేయాల్సి ఉంటుందన్నారు.

పరీక్షలు రాసే అభ్యర్థులు తమ దరఖాస్తులను 20 సెప్టెంబర్, 2024 లోగా ఆన్ లైన్ లో apendts.archakaexaminations.com వెబ్ సైట్ లో సమర్పించాలని తెలిపారు. ఇతర వివరాలకు వెబ్ సైట్ లో లేదా ఆఫీస్ పనివేళల్లో 08645 273139, 9491000607, 9440682996 ఫోన్ నంబర్ లను సంప్రదించాలని ఆగమ పరీక్షల కంట్రోలర్, దేవదాయ శాఖ అడిషనల్ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ సూచించారు.

## పరిశ్రమలలో ప్రాణ నష్టం జరగని విధంగా భద్రతా ప్రమాణాలు పాటించాలి




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలో ఉన్న పరిశ్రమలలో అనుకోని సంఘటనలు జరిగిన సమయంలో ప్రాణ నష్టం జరగని విధంగా యాజమాన్యం భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. జిల్లా కలెక్టరు చాంబరులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వివిధ విభాగాల అధికారులతో డిస్ట్రిక్ట్ సేఫ్టీ ఆడిట్ కమిటీ సమావేశం జరిగింది. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, అమలు పై సమీక్షించారు. 213 హానికర మరియు రెడ్ క్యాటిగిరి పరిశ్రమలకు గాను 143 పరిశ్రమలను నిర్దిష్ట ఆమోదిత ప్రమాణాల నివేదిక (కంప్లేయన్స్ రిపోర్టు) ప్రకారం పరిశీలించడం జరిగిందని, మిగిలిన 70 పరిశ్రమలను పరిశీలించవలసి ఉన్నదని కమిటీ సభ్యులు జిల్లా కలెక్టరుకు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే నెల రోజులలో 40 పరిశ్రమలను పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించి పరిశ్రమలలో అమలు జరుగుతున్న భద్రతా ప్రమాణాల పై నివేదికను తయారు చేయాలన్నారు. అదే విధంగా గతంలో తనఖీలు నిర్వహించిన 143 పరిశ్రమలను కూడా మరల వెరిఫికేషన్ చేయాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. జిల్లాలో ఉన్న పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశాలు నిర్వహించి పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించ డంతో పాటు మార్గదర్శకాలు జారీ చేయాలని జిల్లా పరిశ్రమల అధికారిని ఆదేశించారు.పరిశ్రమలలో పనిచేసే వ్యక్తులకు సంబంధించిన పూర్తి వ్యక్తిగత వివరాలను యాజమాన్యాలతో పాటు అధికారుల దగ్గర ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్.డి.ఓ.చిన్ని క్రిష్ణ, పరిశ్రమలు, ఫ్యాక్టరీలు, అగ్నిమాపక, కార్మిక, సివిల్ సప్లయిస్ మరియు ఏపిఐఐసి శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లో నేడు ఖనిజాన్వేషణ హ్యాకథాన్, క్రిటికల్ మినరల్స్ రోడ్ షో ను నిర్వహించనున్న గనుల మంత్రిత్వ శాఖ

విజయవాడ, (పీఐబీ): గనుల మంత్రిత్వ శాఖ శనివారం హైదరాబాద్ బేగంపేట లో ఖనిజాన్వేషణ పై హ్యాకథాన్, క్రిటికల్ మినరల్స్ పై రోడ్ షో ను నిర్వహించనుంది. ఈ కార్యక్రమం లో కేంద్ర బొగ్గు-గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి, ఆ శాఖ సహాయ మంత్రి శ్రీ సతీష్ చంద్ర దుబే లు పాల్గొంటారు. బిహార్ ఉప ముఖ్యమంత్రి శ్రీ విజయ్ కుమార్ సిన్హా ఈ కార్యక్రమం లో ప్రత్యేక అతిథిగా పాల్గొననున్నారు.

ఖనిజాలను అన్వేషించడంలో వినూత్న పద్ధతులపై ఖనిజాన్వేషక సంబంధ హ్యాకథాన్ దృష్టిని కేంద్రీకరించనుంది. ప్రపంచమంతటా అనుసరిస్తున్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఖనిజ నిక్షేపాల జాడలను గుర్తించాలనేది ఈ కార్యక్రమం లక్ష్యం. భూ భౌతిక సమాచారాన్ని, తత్సంబంధ నమూనాలను, ఈ మధ్య కాలం లో ఉనికిలోకి వచ్చిన కృత్రిమ మేధ (ఎఐ), మెషిన్ లెర్నింగ్ (ఎమ్ఎల్) వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ ప్రక్రియలో వినియోగించుకోవాలనే అంశంపై కార్యక్రమంలో కూలంకషంగా చర్చిస్తారు.

ఇదే కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి నేషనల్ డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ (డిఎమ్ఎఫ్) పోర్టల్ ను కూడా ప్రారంభించనున్నారు. ఈ పోర్టల్ దేశవ్యాప్తంగా డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్స్ కు సంబంధించిన సమాచారాన్ని సమీకరించడానికి కేంద్రీకృత వేదికగా ఉంటుంది. ఈ పోర్టల్ డిఎమ్ఎఫ్ డేటాను అందుబాటులో ఉంచడమే కాక దాని వినియోగాన్ని పర్యవేక్షిస్తుంది.

గనులు, ఖనిజాల అభివృద్ధి, క్రమబద్ధీకరణ (ఎమ్ఎమ్డిఆర్) సవరణ చట్టంలోని సెక్షన్ 11డి ప్రకారం దఖలు పడ్డ అధికారాలను గనుల మంత్రిత్వ శాఖ ఉపయోగించుకొంటూ కీలక, వ్యూహాత్మక ఖనిజాల ఇ- వేలంపాట (ఇ-ఆక్షన్) రెండో, మూడో విడతలను గత ఫిబ్రవరి 29న మొదలు పెట్టింది. రెండో, మూడో విడత బ్లాకులకు ఎంపికైన బిడ్డర్ ల వివరాలను కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రకటించనున్నారు.

ఈ కార్యక్రమం ముగిసిన తరువాత కీలక, వ్యూహాత్మక ఖనిజాల బ్లాకుల ఇ-వేలంపాట (ఇ-ఆక్షన్) నాలుగో విడత కు సంబంధించిన రోడ్ షో ఉంటుంది. ఈ నాలుగో విడత ఇ-ఆక్షన్ ను కిందటి నెల 24న ఎన్ఐటి ద్వారా ఆరంభించడమైంది. ఇ-వేలం ప్రక్రియలో పరిశ్రమ భాగస్వామ్యాన్ని పెంచడానికి, గనుల మంత్రిత్వ శాఖ నిర్వహించే ఇ-వేలం ప్రక్రియ తీరుతెన్నులను ఆసక్తి గల బిడ్డర్ లకు తెలియజేయడానికి రోడ్ షో కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.


## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ ముందస్తు చర్యలు చేపట్టాలి

## వీడియో కాన్ఫరెన్స్ లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. విజయవాడ ఏపీ సెక్రటేరియట్ లోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ల తో ఆయన సీజనల్ వ్యాధులు, తాగునీరు, భారీ వర్షాలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. తాగునీటి పైపులు లీకేజీ లేకుండా చూడాలని, వీధుల్లో చెత్త లేకుండా చూడాలని ఆదేశించారు. సెప్టిక్ ట్యాంక్ పైపులకు నైలాన్ జాలి అమర్చాలని, కాలువల్లో పూడికలు తీయించి నీరు నిల్వ లేకుండా చూడాలని, దోమల నివారణకు అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఔషధాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ , ఇంచార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి శ్రీనివాసరావు, డిఎంహెచ్ఓ బాలాజీ, సిపిఓ రామారావు, జిల్లా పరిషత్ సీఈవో పోలినాయుడు, పబ్లిక్ హెల్త్, మునిసిపాలిటీ, రూరల్ వాటర్ సప్లయ్, మలేరియా శాఖల అధికారులతో పాటు వివిధ జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రామ్ చరణ్ కు మరో అంతర్జాతీయ గౌరవం



'ఆర్ఆర్ఆర్' సినిమాతో గ్లోబల్ స్టార్ గా ఎదిగిన రామ్ చరణ్ కు మరో అరుదైన గుర్తింపు లభించింది. ఆస్ట్రేలియాలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్బోర్న్... తమ 15వ ఎడిషన్ వేడుకలకు చరణ్ ను గౌరవ అతిథిగా ఆహ్వానించింది. ఈ సంస్థ ఏర్పడి 15 సంవత్సరాలు పూర్తవుతోంది. ఈ సందర్భంగా ఆగస్టు 15 నుంచి 25 వరకు జరుపుతున్న వేడుకలకు చరణ్ ను ఆహ్వానించింది.

ఈ సందర్భంగా ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్బోర్న్ టీమ్ మాట్లాడుతూ... తమ 15వ ఎడిషన్ కార్యక్రమానికి చరణ్ హాజరు కానుండటం తమకు మరుపురాని అంశంగా మిగిలిపోతుందని తెలిపింది. వేడుకల్లో చరణ్ నటించిన ప్రముఖ చిత్రాలను కూడా ప్రదర్శించనున్నామని వెల్లడించింది. భారతీయ సినిమాకు చరణ్ చేసిన సేవలకు గాను... 'భారతీయ కళ మరియు సంస్కృతికి అంబాసిడర్' బిరుదును కూడా ప్రదానం చేయనున్నట్టు తెలిపింది.

తనకు గౌరవ అతిథిగా ఆహ్వానం అందడంపై చరణ్ స్పందిస్తూ... ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్బోర్న్ లో భాగం కావడాన్ని ఎంతో గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. మన చిత్ర పరిశ్రమకు ప్రాతినిధ్యం వహిస్తుండటం, ప్రపంచ వ్యాప్త సినీ ప్రముఖులు, అభిమానులతో కనెక్ట్ కావడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఇంత గుర్తింపు, ప్రేమ దక్కడాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని చెప్పారు.

## 3వ జోన్ లో జూలై 25న బహిరంగ వేలం నిర్వహణ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖ నగర పాలక సంస్థ, ఆశీల్ మెట్ట జోన్-3 పరిధిలో గల వివిధ వాణిజ్య సముదాయాలలో ఖాళీగా ఉన్న షాపు రూములు 3 సంవత్సరములు కాలమునకు గుత్తకు ఇచ్చుటకు మరియు శివాజీ పార్కు గేటు, పార్కింగ్ రుసుము వసూలుకు గాను ఇచ్చిన తేదీ నుండి మార్చి 31, 2025 కాలమునకు గుత్త కు ఇచ్చేటకు తేదీ జూలై 25, 2024 ఉదయం 11 గంటలకు జోన్-3 కార్యాలయం ఆశీలు మెట్ట, విశాఖపట్నం వద్ద బహిరంగ వేలం నిర్వహించబడునని జోన్-3 జోనల్ కమిషనర్ విజయలక్ష్మి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.


కావున ఆసక్తి ఉన్న పాటదారులు వేలం పాటలో పాల్గొనవలసిందిగా కోరడమైనదని తెలిపారు. కావున వేలంపాటలో పాల్గొనేవారు జీవీఎంసీ నిబంధనలకు లోబడి వేలం పాటలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. ఇతర వివరాలకు జీవీఎంసీ జోన్-3 ఆశీల్ మెట్ట జోనల్ కార్యాలయంలోని పర్యవేక్షకుని సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

## ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి... ఎమ్మెల్యేకు వినతి



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** మండల కేంద్రమైన పరవాడలో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని శుక్రవారం పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు కి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ వినతి పత్రం అందజేశారు పరవాడలో ఎన్ టి పి సి, ఫార్మాసిటీ, ఇండస్ట్రి యల్ పార్క్ లో సుమారు 40 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని వీరికి ఈఎస్ఐ ఆసుపత్రి అవసరం ఉందని గతంలో కూడా పరవాడలో ఈఎస్ఐ డిస్పెన్సరీ ఏర్పాటు చేసి ఒక్కసారి కూడా తెరవలేదని ఆయన తెలియజేశారు. ఇప్పటికైనా నూతన ప్రభుత్వం ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేసి కార్మికులకి వైద్య సేవలు అందించాలని గని శెట్టి కోరారు, మల్కాపురం లో ఉన్న ఈఎస్ఐ హాస్పిటల్ లో బర్నింగ్ వార్డ్ ఏర్పాటు చేసి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలని ఈఎస్ఐ ఉన్న ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు, ఈఎస్ఐ అన్ని పరిశ్రమల్లో అమలయ్యేలా చర్యలు చేపట్టాలని అలాగే ప్రతి ఈఎస్ఐ ఉన్న కార్మికుడికి సేవలు అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు.

## ఇసుక అక్రమ రవాణాను తక్షణమే అరికట్టాలి



**విజయనగరం:** జిల్లాలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణా ను తక్షణమే ఆపాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశించారు. రెవిన్యూ వారు కేసు లు పెడుతున్నప్పటికీ పోలీస్ శాఖ చర్యలు తీసుకోవడం లేదని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం శుక్రవారం కలెక్టర్ అయన ఛాంబర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా స్థాయి కమిటీ సభ్యులంతా క్షేత్ర స్థాయి లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అక్రమ రవాణా చేస్తున్న వాహనాలను వెంటనే సీజ్ చేయాలని రవాణా అధికారులకు ఆదేశించారు. తక్షణమే సిసి కెమెరా లను ఏర్పాటు చేయాలని మైన్స్ డి డి కు ఆదేశించారు. పోలీస్, రెవిన్యూ, మైన్స్, రవాణా శాఖల అధికారులు వెంటనే తనిఖీలు నిర్వహించి అక్రమ రవాణా ను అరికట్టాలని సూచించారు. గ్రామ స్థాయి లో ట్రాక్టర్ ల తో అమ్మకుండా చూడవలసిన బాధ్యత వి ఆర్ ఓ లదేనని తెలిపారు. ఒక గ్రామం నుండి వేరొక గ్రామానికి ట్రాక్టర్ల ద్వారా తరలించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ సమావేశం లో జే.సి కార్తీక్, ఆర్.డి.ఓ లు సూర్యకళ , శాంతి , సాయి శ్రీ , అదనపు ఎస్.పి అసమా ఫర్హీన్, పిసిబి డి డి సరిత, మైన్స్ డి డి సూర్య చంద్ర రావు, భూగర్భ జల శాఖ డి డి దుర్గ ప్రసాద్, ట్రాన్స్పోర్ట్, పంచాయతి అధికారులు పాల్గొన్నారు.

## కాలినడకన తిరుమల చేరుకున్న ఏపీ హెూంమంత్రి అనిత



ఏపీ హెూంమంత్రి వంగలపూడి అనిత మెట్లమార్గం ద్వారా కాలినడకన తిరుమల చేరుకున్నారు. అనంతరం వెంకటేశ్వర స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనం అనంతరం మీడియాతో మాట్లాడుతూ, తిరుమల మెట్ల మార్గంలో అభివృద్ధి పనులు చేయాల్సి ఉందని తెలిపారు. నడక మార్గంలో భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. నడక మార్గంలో దివ్య దర్శనం టోకెన్లు జారీ చేయడంలేదని, తిరిగి టోకెన్లను పునరుద్ధరించాలని అధికారులకు సూచించారు.

అంతకుముందు, హెూంమంత్రి అనితకు తిరుపతిలో పద్మావతి అతిథి గృహం వద్ద పోలీసులు గౌరవ వందనం సమర్పించారు.

# జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చి దిద్దుదాం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లాను జాయింట్ యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రభుత్వ శాఖల సహాయ సహకారాలు,సమన్వయం,ఉమ్మడి భాగస్వామ్యంతో డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చి దిద్దడానికి విస్తృత చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు మరియు సభ్యులు గొండుసీతారాం లు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్,జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సారథ్యంలో బాలలు మత్తు పదార్థాలు మరియు మాదక ద్రవ్యాలు నియంత్రణ చర్యలు గురించి జిల్లాలో బాలలతో పనిచేస్తున్న కీలక ముఖ్య శాఖలైన బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, పోలీసు శాఖ, విద్యా శాఖ, ఎక్సైజ్ శాఖ,సాంఘిక సంక్షేమ శాఖ, పంచాయత్ రాజ్, మున్సిపల్ శాఖ, సమాచార, పౌర సంబంధాల శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ,వైద్య,ఆరోగ్య శాఖ, రైల్వే మొదలగు శాఖలకు సంబంధించి ఉన్నతాధికారులతో జిల్లా రెవెన్యూ అధికారి జి.కేశవ నాయుడు సారథ్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లాలో డ్రగ్స్ నియంత్రణ కోసం చేపడుతున్న కార్యక్రమాలను వివిధ శాఖల అధికారులు ద్వారా పూర్తి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు,అలాగే చేపట్టవల సిన నియంత్రణ చర్యలు వివరించడం జరిగింది,ఈ సందర్భంగా మెడికల్ షాప్స్ మరియు మద్యం దుఃఖాణాల్లో తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు,ఆంధ్ర ప్రదేశ్ రాష్టం డ్రగ్స్ నియంత్రణ కోసం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియు నిపుణులు సహకారంతో ఎటువంటి చర్యలు చేపడుతున్నారో అడిగి తెలుసుకున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నియంత్రణ కోసము అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగు తోందని, కొంతమంది రాష్ట్ర మంత్రులుతో కమిటీ వేసి చర్చలు, నియంత్రణ చర్యలు కోసం ప్రనాళి కలు రూపొందించడం జరిగిందని తెలిపారు.

డ్రగ్స్ నియంత్రణ కోసం మరికొన్ని ప్రత్యేక కౌన్సిలింగ్ విదానాలు, పునరావాస కేంద్రాలు,డీ ఎడిక్షన్ కేంద్రాల ఏర్పాటుతో పాటు పాఠశాలలు,కళాశాలలు,వివిధ పునరా వాస కేంద్రాలు మరియు వసతి గృహాల్లో మనస్తత్వ వేత్తల నియామకం కోసము ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అధిక శాతం అధికారులు కోరడం జరుగుతుందని తెలిపారు,అలాగే విద్యా శాఖ, పోలీసులు, సెబ్ అధికారులు వీటి నిర్మూలనపై విస్తృత అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు,రైల్వే శాఖాధికారులు గవర్నమెంట్ రైల్వే పోలీసు అధికారుల సమన్వయంతో పిల్లలతో మాదక ద్రవ్యాలను సరఫరా చేసే వ్యక్తుల మూలాలపై దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. అలాగే ఔషద నియంత్రణాధికారులు మత్తును కలిగించే వివిధ ఔషదాలను పిల్లలకు అమ్మకుండా కట్టుదిట్టమైన ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖాధికారులు ఎలక్ట్రానిక్,ప్రింట్ మీడియా ద్వారా మాదక ద్రవ్యాల వినియోగం వల్ల పిల్లల భవిష్యత్ ఏ విధంగా ఛిద్రం అవుతుందో డాక్యుమెంటరీలు రూపంలో విస్తృత ప్రచారం చేపట్టాలని సూచిస్తున్నట్లు చెప్పారు,ఇటువంటి సమీక్ష సమావేశాలు రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించి ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ పిల్లలకు చక్కని ఫలితాలు అందించే దిశగా అడుగులు వేస్తున్నట్లు అప్పారావు, సీతారాం లు చెప్పారు.ఈ సమావేశంలో జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.ఎన్.రాణి,జిల్లా బాలల సంరక్షణ అధికారి ఏ.సత్యన్నారాయణ, పాలకొండ డి ఎస్ పి జి వి కృష్ణా రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై సత్యం నాయుడు, జిల్లా పరిషత్ రాజ్ కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి ఎం రుక్మాంగదయ్య, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఎం.డి. గయాజుద్దీన్, జిల్లా బిసి సంక్షేమ సాధికారిత అధికారి ఎస్.కృష్ణ, జిల్లా కార్మిక శాఖ అధికారి కె. రామ కృష్ణా రావు, సెబ్. ఎక్సైజ్, జిల్లా పరిషత్, విద్యాశాఖ, ఆరోగ్య, మునిసిపల్, సమాచార పౌర సంబంధాల, రైల్వే, ఆర్టీసీ, సాంఘిక సంక్షేమ శాఖ,అటవీ శాఖ,నీడ్, ఐ.ఆర్ పి.డబ్ల్యూ తదితర స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు.

# డ్రైవర్లపై ఊరిత్రాడు వంటి బిఎన్ఎస్ 106 (1,2) రద్దు చేయాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రోడ్డు రవాణా డ్రైవర్లుకు ఊరిత్రాడు వంటి బిఎన్ఎస్ సెక్షన్ 106 (1,2), మోటారు ట్రాన్స్‌పోర్టు సవరణ చట్టం 2019, జివో నెం. 21ని రద్దు చేయాలని, డ్రైవర్లుకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని, పెట్రోల్, డీజిల్‌లో పన్ను మినహాయింపు ఇవ్వాలని, డిమాండ్లలను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పార్లమెంట్ అసెంబ్లీ సమావేశాల్లో నిర్ణయించాలని అల్ ఇండియా రోడ్‌ట్రాన్స్ పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి శివాజీ, ముజాఫర్ హామ్మద్ పిలుపు నిచ్చారు. అలాగే ఆటో రిక్షా కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కె.సత్య నారాయణ అధ్యక్షత వహించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు శంకర్, విశాఖజిల్లా మోటారు జిల్లా మోటార్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ గౌ. బి.జగన్, అధ్యక్ష, కార్యదర్శులు శివ, అప్పలరాజు అల్లూరి విజ్ఞాన కేంద్రంలో జరిగిన రాష్ట్ర రవాణా కార్మికుల సదస్సులో ప్రసంగించారు.



ముజాఫర్ మాట్లాడుతూ మోటారు ట్రాన్స్‌పోర్టు చట్టం, సెక్షన్ 106 (1,2) అనేక దాడులు చేస్తున్నారు. రవాణా రంగంలో అత్యధిక మంది ప్రయాణీకులకు సేవలందించే వారిలో రోడ్డు రవాణా డ్రైవర్లది కీలకస్థానం. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం డ్రైవర్ల మెడకు ఉరితాడు బిగించే విధంగా సెక్షన్‌లు 106 (1) (2) హిట్ అండ్ రన్. చట్టాన్ని 21 డిసెంబర్ 2023న తీసుకువచ్చింది. గతంలో ప్రమాదానికి డ్రైవర్ నిర్లక్ష్యం కారణం అయితే గరిష్టంగా 2 సంవత్సరాలు శిక్ష ఉండేది. ఇప్పుడు మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన సెక్షన్ 106 (1) (2) ప్రకారం 10 సంవత్సరాల జైలు 7 లక్షల జరిమానా విధించేలా నిబంధనలు తయారు చేసింది. ఇప్పటివరకు ప్రమాదాలు జరిగిన వంటనే స్టేషన్ బెయిల్ తీసుకునే అవకాశం ఉండేది. కొత్త చట్టంలోని నిబంధనల వలన కోర్టులో మెయిల్ కోసం ఎదురు చూడాల్సి వస్తుంది. జివో నెం. 21 & 2019 మోటారు ట్రాన్స్‌పోర్టు చట్టంలో భారీగా పెంచిన జరిమానాలు అమలులోకి వచ్చి 4సంవత్సరాలయ్యింది. కానీ ప్రమాదాలు తగ్గలేదు సరికదా 2022లో ప్రమాదాలు పెరిగాయని ప్రభుత్వ గణాంకాలే తెలియజేస్తున్నాయి. అందుచేత ప్రమాదాలకు అసల్కెన కారణాలను పరిష్కరించకుండా శిక్షలు పెంచితే ప్రమాదాలు తగ్గుతాయని చెప్పడం మోసగించడమేనని అనుభవం రుజువు చేస్తున్నది.

రవాణా రంగ కార్మికుల ద్వారా ప్రభుత్వాలకు 5 లక్షల కోట్ల రూపాయలు సంపాదించి పెడుతున్న మోటారు కార్మికుల సంక్షేమానికి ఎటువంటి చట్టం లేకుండా పోయింది. డ్రైవర్లు ఏ విధమైన ప్రమాదానికి గురి అయినా ఆ కుటుంబానికి ఎటువంటి ఆర్థిక సహాయం అందడం లేదు. ఆటో డ్రైవర్లు ఇతర రవాణా రంగ కార్మికులకు రక్షణ కల్పించే విధంగా కేరళ, తమిళనాడు, పశ్చిమబెంగాల్, డిల్లీ రాష్ట్రాల తరహాలో సమగ్ర సంక్షేమ చట్టాన్ని చేయాలని వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది.

రవాణా రంగం కార్మికుల సమస్యలపై బుక్‌లెట్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కింది డిమాండ్లలను ప్రభుత్వం పరిష్కారం చేయకపోతే సాధనకై డ్రైవర్లలంతా కృషి చేయాలని సదస్సు తీర్మానించడం జరిగింది.

అసంఘటిత రంగంలోని రోడ్డు రవాణా కార్మికులకు పిఎఫ్., ఇఎస్ఐతో కూడిన సామాజిక భద్రతా చట్టం చేపట్టాలి. యాక్సిడెంట్ అయిన వారికి ఉచిత వైద్యసదుపాయం ప్రభుత్వమే భరించాలి. చనిపోయిన వారికి 10 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలి. 60 ఏళ్ల దాటిన డ్రైవర్లకు 9 వేలు పెన్షన్ ఇవ్వాలి.

పని చేస్తున్న కార్మికుల సంఖ్యతో సంబంధం లేకుండా అన్ని కార్మిక చట్టాలు రోడ్డు రవాణా కార్మికులందరికీ వర్తింపచేయాలి.

అన్ని జాతీయ రహదారులపై డ్రైవర్లకు అన్ని సౌకర్యాలతో విశ్రాంతి గదులు, మంచినీరు, టాయిలెట్స్ ఏర్పాటు చేయాలి.

రోడ్డు ప్రమాదాలను అధ్యయనం చేయడానికి మరియు బాధ్యులను గుర్తించడానికి నిపుణులతో స్వతంత్ర దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలి.

స్వయం ఉపాధి పొందిన వాణిజ్య వాహనాల యజమానులకు జాతీయ బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు ఏర్పాటు చేయాలి మరియు ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీల దోపిడీని అరికట్టాలి.

2023 చట్టంలోని క్రూరమైన నిబంధనలు 106(1)డ(2) ఉపసంహరించుకోవాలి

రవాణా రంగానికి మరణ శాసనమైన మోటర్ వెహికల్ చట్టం సవరణ 2019 రద్దు చేయాలి

డీజిల్, పెట్రోల్‌పై ప్రభుత్వ పన్ను మినహాయింపు ఇవ్వాలి.

భీమా ప్రీమియం మరియు టోల్ ఛార్జీలు తగ్గించాలి.

డ్రైవర్లు మరియు కష్టమర్ల ప్రయోజనాలను కాపాడేందుకు భారత ప్రభుత్వం మొదల్కెన వాటికి ప్రత్యామ్నాయ యాప్‌ను అభివృద్ధి చేయాలి. 5% మాత్రం తీసుకోవాలి. అప్పటి వరకు ఛార్జీలు, కార్మికుల సంక్షేమం మొదల్కెన వాటికి సంబంధించి ఇప్పటికే ఉన్న యాప్ కంపెనీలను నియంత్రించేందుకు చట్టాన్ని రూపొందించాలి.

వాహన స్క్రాపింగ్ విధానం తప్పనిసరి కాకూడదు. ఇది ఐచ్ఛికంగా ఉండాలి. 'ఈ' చలానాలు రద్దు చేయాలి.

ప్రతిసారి పెంచే గ్రీన్ ట్యాక్స్‌ను రద్దు చేయాలి.

కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి.

మున్సిపాల్టీ పరిధిలో పార్కింగ్ స్థలాలు కేటాయించాలి.

# ఏయూ పరిపాలనా భవనం వద్ద ఇనుప గేట్లు తొలగింపు


**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంచార్జి వీసీగా ఆచార్య జి.శశిభూషణ రావు పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత కొద్ది గంటల్లోనే ఏయూలో పలు సంస్కరణలు ప్రారంభమయ్యారు. ఎప్పటి నుంచో ఏయూ ఉద్యోగులు, పెన్షనర్లు ఎదురుచూస్తున్నట్లుగానే వారి జీతాలు, పెన్షన్లను ఖాతాలలో జమ చేసారు. ఉదయం నుంచి ఏయూ పరిపాలనా భవనం ఎదురుగా ఉన్న ఇనుప గేట్లు, కంచెను తొలగించే పనులను ప్రారంభించారు. యుద్ధ ప్రాతిపదికన వీటిని తొలగించి, వర్సిటీ పరిపాలనా భవనంలోనికి విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు స్వేచ్ఛగా వచ్చే విధంగా వెసులుబాటు కల్పించారు. గతంలో ఏర్పాటు చేసిన మూడంచెల బద్రత వలయాన్ని తొలగించాలని విద్యార్థులు, పరిశోధకులు, ఉద్యోగులు, ప్రజలు, ప్రజా ప్రతినిధుల నుంచి విజ్ఞప్తులు వచ్చాయి. ఇంచార్జి వీసీగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా ఆయన ఈ నిర్ణయాన్ని అమలు చేసారు. వర్సిటీ అధికారులను కలవడానికి ఎవరైనా స్వేచ్ఛగా రావచ్చుననే సందేశాన్ని ఆచార్య జి.శశిభూషణ రావు ఆచరణలో చేసి చూపారు.



రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తరువాత వీసీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలను తొలిసారిగా ఏర్పాటు చేశారు. శుక్రవారం తన చాంబర్‌లో వీసీ ఆచార్య జి.శశిభూషణ రావు వీటి ఏర్పాటును స్వయంగా పరిశీలించారు.

గత ఇరవై రోజులుగా వేతనాల కోసం ఎదురుచూస్తున్న ఏయూ ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన ఫైలుకు వీసీ ఆచార్య శశిభూషణ రావు సత్వరం ఆమోదం తెలిపారు. వెనువెంటనే ఉద్యోగులు ఖాతాల్లో జీతాలు, పెన్షన్లు జమ కావడంతో ఉద్యోగుల, పెన్షనర్ల సంతోషానికి అవధులు లేవు. పదవీ బాధ్యతలు చేపట్టిన కొద్ది గంటల్లోనే ఈ నిర్ణయాలు తీసుకుని, అమలు చేసారు.

## మురళీ వసంత దంపతుల ఆర్థిక సాయంతో అన్నదానం



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ , 13వ వార్డు దీన దయాళపురం శ్రీ దుర్గాదేవి అమ్మవారి ఆలయం లో ప్రతి శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని గౌతమి గ్రామ సేవా సంఘం నేతృత్వంలో నిర్వహిస్తున్నారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక నాయకులు నల్లజర్ల మురళి వసంత అరుణ కుమారి, దేవి, రమ్య కుటుంబ సభ్యుల ఆర్థిక సాయంతో సుమారు 300 మంది భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని నల్లజర్ల మురళీకృష్ణ చేతుల మీదుగా వడ్డించారు. ఈ సందర్భంగా ఆలయ అన్నదాన కమిటీ సభ్యులు అప్పారి మరిడిశెట్టి, అప్పారి ప్రభాకర్ రావు మాట్లాడుతూ గత 13 ఏళ్లగా అమ్మవారి ఆలయంలో ప్రతి శుక్రవారం భక్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. భక్తులు తమ పేరు మీద అన్నదానం చేయాలనుకునేవారు అన్నదాన కమిటీని సంప్రదించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

